ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, డిసెంబర్ 10, 2010

పదమూడవ సమావేశము, సంపుటము VII, నంబరు. 1

వికృతి నామ సం. మార్గశిర శు. 5

**FRIDAY, THE 10TH DECEMBER, 2010**

**THIRTEENTH SESSION, VOLUME VII, NO.1**

**19 AGRAHAYAN, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ పి. సత్యనారాయణ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలపచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ సూరారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**శుక్రవారం, డిసెంబరు 10, 2010**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం :

విషయం : విద్యార్థులపై కేసుల ఎత్తివేత గురించి.

2. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

3. సభా సమక్షంలో పెట్టిన పత్రాలు

4. సభా కార్యక్రమం :

కాంట్రాక్టు లెక్చరర్ల సమ్మె గురించి

5. ప్రకటన :

విషయం : తాత్కాలిక ఉపాధ్యక్షుల నియామకం గురించి.

6. లఘు చర్చ :

రాష్ట్రంలో ఇటీవలి వరదలు, భారీ వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి.

7. అర్జీల స్వీకరణ :

8. లఘు చర్చ కొనసాగింపు :

9. ప్రకటన :

విషయం : సభా నాయకుడిగా శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి నియామకం గురించి.

10. లఘు చర్చ కొనసాగింపు :

11. సభా కార్యక్రమం :

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
**2010,** డిసెంబరు **10**వ తేది, శుక్రవారం
పదమూడవ సమావేశపు మొదటి రోజు
(సభ ఉదయం **10.00** గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

సభా కార్యక్రమం – విద్యార్థులపై కేసుల ఎత్తివేత గురించి

శ్రీ ఎన్. లక్ష్మణరావు (కృష్ణా గుంటూరు) : విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. గత సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన మాటలు వెంటనే నిలబెట్టుకోవాలి.

శ్రీ కె. యాదవరెడ్డి (అసెంబ్లీ) : ఒక్క ప్రాంతం అనే కాదు. అన్ని ప్రాంతాలలో విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి.

MR. CHAIRMAN: Please take your seats. I am not allowing it.

శ్రీ ఎన్. లక్ష్మణరావు : ఒక్క నిమిషం నన్ను మాట్లాడనివ్వండి.

MR. CHAIRMAN: I am not allowing this. This is too much. Do not create any precedent. I am not allowing…. I am very serious. Out of the way, you have taken. You want House to function or not?

శ్రీ ఎన్. లక్ష్మణరావు: పోయిన సంవత్సరం కేంద్ర ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

(ప్రతిపక్షంలో కొందరు గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని అనసాగారు )

శ్రీ కె. యాదవరెడ్డి: విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలి.

(శ్రీమతి ఎన్. రాజకుమారి పాడైపోయిన వరి కంకులు, పత్తి మొక్కలను పట్టుకొని పోడియం వద్దకు వచ్చారు )

మిస్టర్ చైర్మన్: సభలో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి.

శ్రీ కె. యాదవరెడ్డి: అధ్యక్షా,...

మిస్టర్ చైర్మన్: మీరు సమయం తీసుకొని మాట్లాడండి

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి (అసెంబ్లీ) : ప్రభుత్వ స్టాండ్ ఏమిటో చెబితే బాగుంటుంది. ఈ విషయంలో అందరిదీ ఒకటే అభిప్రాయం ఉంది.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు మాట్లాడుతారు

(పోడియం వద్ద ఉన్న గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎన్. రాజకుమారి తిరిగి తమ స్థానానికి వచ్చారు)

శ్రీ వట్టి వసంతకుమార్: అధ్యక్షా, ఉభయ సభల్లో ఈ రోజు అకాల వర్షాల వల్ల రైతులకు వాటిల్లిన ఇబ్బందుల మీద ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. శాసనసభలో దీనికి సంబంధించిన చర్చ ఉంది. ముఖ్యమంత్రిగారు అక్కడ నుండి ఈ సభకు వచ్చిన వెంటనే దీని మీద స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: 'ఏ' గ్రూప్ మినిస్టర్స్ ఉంటే సభకు అనుకూలంగా ఉంటుంది.

SRI VATTI VASANT KUMAR: Sir, I will keep them informed. The Government will give its Statement on this at a later time. వ్యవసాయానికి సంబంధించి ఈ రోజు ఉభయ సభల్లో చెబుతారు. మిగిలిన అన్ని అంశాలు వాయిదా వేసి ఈ విషయం గురించి చర్చించడానికి నిర్ణయించారు. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సభకు వచ్చిన తరువాత మాట్లాడుతారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు కదా! Now Item Nos. I & II as listed in the Agenda.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the Greater Hyderabad Municipal Corporation (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No. 8 of 2010), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Ordinance 2010 (A.P. Ordinance No. 9 of 2010), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance 2010 (A.P. Ordinance No. 10 of 2010), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Andhra Pradesh Universities Acts (Amendment) Ordinance 2010 (A.P. Ordinance No. 11 of 2010), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

5. A copy of the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) (Second Amendment) Ordinance 2010 (A.P. Ordinance No. 12 of 2010), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

<u>సభా సమక్షంలో పెట్టిన పత్రం</u>

A copy of the report on the decision of the Business Advisory Committee taken at its meeting held on 9th December, 2010

(అంతరాయం)

శ్రీ ఎన్. లక్ష్మణరావు: మొత్తం దశలవారీగా చెప్పమనండి.

MR. CHAIRMAN: Now we will take-up short discussion.

<u>సభా కార్యక్రమం – కాంట్రాక్టు లెక్చరర్ల సమ్మె గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, దానికి సంబంధించి మాకు statement రాలేదు. What is the basis for discussion Sir?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (ప్రకాశం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, గత నెల 25వ తేదీ నుండి కాంట్రాక్ట్ లెక్చరర్లు దాదాపు 9,000 మంది నిరవధిక సమ్మెలో ఉన్నారు. ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదు. ఈ రోజు ఉదయం 10 గంటలలోపు పరిష్కరించకపోతే నేను నిరాహారదీక్షను చేపడతానని ప్రకటించాను. ఆ సమస్యకు సంబంధించిన చర్చ విషయంలో వాయిదా తీర్మానం ఇస్తే అనుమతించలేదు.

మిస్టర్ ఛైర్మన్: నిన్న బిఏసిలో చర్చించాము.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : వారు నోటీసు ఇచ్చిన తరువాత వారికి సమాచారం రావాలి కదా!

ప్రొ.కె. నాగేశ్వర్ (మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, వారి చర్చను అనుమతించండి.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి (మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : కాంట్రాక్ట్ లెక్చరర్లు 15 రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మూసి వేయబడుతున్నాయి. ...

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, తమరు నిన్న ఒప్పుకున్నారు. కాని లిస్ట్‌లో రాలేదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : అధ్యక్షా, కాంట్రాక్ట్ లెక్చరర్లే కాదు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. వారందరి విషయంలో కూడా చర్చ జరగాలి.

10.10 am

మిస్టర్ ఛైర్మన్ ః రాధాకృష్ణయ్య గారూ, అందరి గురించి చర్చిద్దాం.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఒక్క కంట్రాక్టు లెక్చరర్ల గురించే కాదు, అవుట్‌సోర్సులో పని చేస్తున్న వారి గురించి కూడా చర్చించడానికి మాకేమి అభ్యంతరం లేదు. కంట్రాక్టు లెక్చరర్లు 15 రోజుల నుండి దీక్షలో ఉన్నారు. క్లాసులు జరగడం లేదు. వారి కోసం గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ శర్మ గారు నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు.

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారూ, మీరు సభలో చర్చ జరగనివ్వరు. బయటకు పోయి చర్చకు అనుమతించడం లేదని మీరే అంటారు. రెండూ మీరే అంటారు. ఎట్లా? చర్చకు సమయాన్ని ఇస్తామన్నాను కదా! సమయాన్ని ఆదా చేసుకుంటే మనం సభలో చర్చించవచ్చు. సభ్యులు అర్థం చేసుకోవాలి. మీ పరిస్థితి, నా పరిస్థితి, సభా పరిస్థితి అన్నీ అర్థం చేసుకోవాలి కదా ! Try to save the time, so that we can go ahead with the discussions.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, నల్గొండ, ఖమ్మం) ః అధ్యక్షా, మాట్లాడడానికి అనుమతించమని శర్మగారు తన స్థానంలో నిలబడ్డారు.

MR. CHAIRMAN: Ramaiah Garu, I will give the time.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, కంట్రాక్టు లెక్చరర్లు సంవత్సరం క్రితం ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. వాటిల్లో ఇప్పటి వరకు ఏ ఒక్క అంశాన్ని అమలు చేయలేదు. వాళ్లు అక్టోబరు నెలలోనే సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చినా, వాళ్లు ఆందోళనలో ఉన్నా, ప్రభుత్వం ఈనాటికి కూడా వాళ్ల సమస్యల గురించి పట్టించుకోలేదు. వాళ్లు నిరవధిక దీక్షలో ఉన్నారు. దాదాపు రెండు లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు చదువు లేక మొత్తం డిస్టర్బ్ అయి ఉన్నారు. వారికి కనీస వేతనాలు లేవు. మరొక ప్రక్క రెగ్యులర్ ఉద్యోగులకు పీఆర్‌సీలో జీతాలు పెరిగినాయి. వారి జీతంలో 10 వ వంతు జీతానికి కంట్రాక్టు లెక్చరర్లు పని చేస్తున్న పరిస్థితి ఉంది. మేము చాలా స్పష్టంగా డిమాండ్ చేసినా, ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు కాబట్టి నేను ఇప్పుడే ఈ సభ నుండి బయటకు వెళుతూ వెంటనే నిరవధిక నిరాహారదీక్షలో కూర్చుంటున్నాను. సమస్యను పరిష్కరించేవరకు నా నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తానని ప్రకటిస్తూ సభ నుండి వాకౌట్ చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ః (శర్మ గారిని ఉద్దేశించి) శర్మ గారూ, వెళ్లవద్దు, ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించడానికి ప్రయత్నిద్దాం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః నేను వెళ్లుతున్నాను. మీ ప్రయత్నం మీరు చేయండి. ఇక చెప్పడం అంటూ ఏమి లేదు. సమస్యను పరిష్కరించవలసిందే.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు సభ నుండి బయటకు వెళ్లిపోయారు)

మిస్టర్ ఛైర్మన్ : ( రామయ్య గారిని ఉద్దేశించి) శర్మ గారు బయటకు వెళ్లిపోతున్నారు కాబట్టి వారితో ఇక చర్చ ఏమిటి? అందరూ దయచేసి కూర్చోండి.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, శాసన మండలి సభ్యుడు నిరాహార దీక్షకు కూర్చుంటున్నప్పుడు సభ దానిని పట్టించుకోకపోవడమనేది సత్సంప్రదాయం కాదని మనివి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం రియాక్ట్ కావాలి. దయచేసి, ప్రభుత్వం రియాక్ట్ కావాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ) అధ్యక్షా, కంట్రాక్టు లెక్చరర్ల యొక్క హక్కులను కాపాడాలి. వారికి కూడా వేతనాలు పెంచాలి కదా!

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ బి. మోహన్ రెడ్డిని ఉద్దేశించి) : మరల అదే అంటారు. ఇంతకు ముందు సభ్యులు చెప్పిన దాని గురించే మరల మాట్లాడుతున్నారు. చర్చకు అనుమతిస్తానని చెప్పాను కదా You save the time.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయంపై ఒకసారి ఆలోచించండి. చాలా రోజుల నుండి వాళ్లు సమ్మెలో ఉన్నారు. నిరాహార దీక్షలో ఉన్నారు. మరల శాసన మండలి సభ్యులు కూడా ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. విద్యా శాఖ మంత్రి గారి చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్ శర్మ గారు కంట్రాక్టు లెక్చరర్ల సమస్యలను పరిష్కరించేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించి బయటకు వెళ్లారు కాబట్టి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరేదేమిటంటే, 13 వ తేదీన కాల్ అటెన్షన్‌లో అడ్మిట్ చేస్తామని బీఏసీలో చెప్పారు. అందుచేత, తప్పనిసరిగా ఈ అంశాన్ని పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, ఇప్పుడు గౌరవ సభ్యుడు చేపట్టే ఆమరణ నిరాహార దీక్షను విరమించుకోవలసిందిగా ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అన్నింటికి సభలో ఒక మంత్రి గారే ఉన్నారు. 'A' గ్రూపులో ఎంత మంది మంత్రులున్నారో తెలుసా? Ensure the presence of all the concerned Ministers also who are concerned with 'A' group here.

SRI VATTI VASANT KUMAR : We will do it Sir. Within 15 minutes, they will come.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, 'ఏ' గ్రూపులో దాదాపు 20 మంది మంత్రులున్నారు.

డా. కె. నాగేశ్వర్ : శాసన మండలి సమావేశాలు జరిగేది ఆరు రోజులు మాత్రమే అని అన్నారు.

శ్రీ వట్టి వసంత కుమార్ : అధ్యక్షా, గడచిన 15 నిమిషాలలో గౌరవ సభ్యులు పలు అంశాలను ప్రస్తావించడం జరిగింది. నిన్ననే జరిగిన బీఏసీ సమావేశంలో ఈ విషయాలన్నింటిని చర్చించడం జరిగింది. అధ్యక్షా, మీరు ఏ రకంగా అయితే సమయాన్ని కేటాయిస్తారో, ఆ రకంగా అన్ని సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : సభలో 'ఏ' గ్రూపు మంత్రులు ఎందుకు లేరని సభ్యులు అడుగుతున్నారు?

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అత్యవసరంగా ఒక మీటింగు పెట్టడం వల్ల చాలా మంది మంత్రులు ఆ మీటింగులో ఉన్నారు. మీటింగ్ అయిన వెంటనే సభకు రావలసిందని సందేశాన్ని కూడా పంపడం జరిగింది. ఆ మీటింగు అయిపోగానే మంత్రులు ఇక్కడకు వస్తారు.

డా. కె. నాగేశ్వర్ : గౌరవ సభ్యులు నిరాహార దీక్షకు కూర్చుంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్ గారూ, మీటింగ్ అయిపోయిన తరువాత వస్తారని మంత్రి గారు చెబుతున్నారు కదా.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా, సభ్యులను కూడా దయచేసి పరిస్థితిని అర్థం చేసుకోమనండి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, సంబంధిత మంత్రి గారు వచ్చేంతవరకు సభను వాయిదా వేయండి.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్ గారూ, సభను వాయిదా వేసే అవసరం లేదు. కొంచెం ఆగండి. మంత్రులు వస్తారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ముఖ్యమంత్రి గారు మంత్రులతో మీటింగు పెట్టామంటున్నారు. ఇక్కడున్న వారు మంత్రులు కాదా?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఒక రూలింగ్ ఇవ్వండి. సభ మర్యాద దృష్ట్యా, తప్పనిసరిగా గ్రూపులో ఉన్న మంత్రులు అత్యవసర పరిస్థితులలో తప్పించి, ఒకరిద్దరు మినహా, 90 శాతం మంది మంత్రులు హాజరైతేనే సభకు గౌరవం ఉంటుంది. దీనిలో సభ్యులందరి అభిప్రాయం ఒకటే. ఎన్ని కారణాలున్నా, సభకు ఇచ్చే గౌరవ మర్యాదలు ఇవ్వవలసిందే. అందులో రాజీ అనేది లేదు. అత్యవసర పరిస్థితులలో తప్ప, ఎట్టి పరిస్థితులలోను మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించాలి. ముఖ్యమంత్రి గారు అనుమతించిన ఇద్దరు, ముగ్గురు మంత్రులు తప్ప మిగతా మంత్రులంతా, సభలో 90 శాతం మంత్రుల హాజరుంటేనే సభకు మర్యాద ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : (కృష్ణా) అధ్యక్షా, మంత్రులు వచ్చేంతవరకు సభను వాయిదా వేయండి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, వాళ్ల అబ్జర్వేషన్ చెబితే సరిపోతుంది. సభను వాయిదా వేయవలసిన అవసరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : వెంకట శివారెడ్డి గారూ, రాజేంద్ర ప్రసాద్ గారూ దయచేసి కూర్చోండి. I will discuss the matter with the Chief Minister.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లి) : అధ్యక్షా, మంత్రులను 'ఎ 'గ్రూపు, 'బి' గ్రూపుగా విభజించి ఏమి లాభం? ఏ, బి గ్రూపులలోని మంత్రులు సభకు హాజరు కాకపోతే శాసన మండలికి అగౌరవం.

మిస్టర్ ఛైర్మన్ : వెంకటేశ్వర్లు గారూ, నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాను. దయచేసి కూర్చోండి.

Now there is an announcement.

## ప్రకటన

## తాత్కాలిక ఉపాధ్యక్షుల నియామకం గురించి

I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice-Chairmen for the Thirteenth Session:

1. Sri Gidugu Rudra Raju
2. Sri S. Jagadeeshwar Reddy
3. Sri T.G.V. Krishna Reddy
4. Sri Chukka Ramaiah.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, వసంతకుమార్ గారు 'ఏ' గ్రూపు మంత్రి గారా లేక బి గ్రూపు మంత్రి గారా? చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్ : గ్రూపు 'ఏ' లో ఉన్నారు.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా, గ్రూపు 'బి' లో ఉన్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (వసంత కుమార్ గారిని ఉద్దేశించి . . ) రికార్డు చూచి చెప్పండి. గ్రూపు 'ఏ' లోనే ఉన్నారు. గ్రూపు 'బి' లో కాదు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మంత్రులను గ్రూపులుగా చేయడంలో కూడా తప్పు చేస్తే ఎలా?

MR. CHAIRMAN: I have already corrected.

శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, వసంత కుమార్ గారు 'ఏ' గ్రూపులో ఉన్నారా? 'బి' గ్రూపులో ఉన్నారా?

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసన మండలి సభ్యులు నిరాహార దీక్ష చేస్తానంటే దానికి ప్రాధాన్యత లేకపోతే ఎలా?

MR CHAIRMAN: Subba Reddy garu, Sudhakar Reddy garu, I will take-up this matter. I will talk to the Chief Minister in this regard. Now, please allow the discussion to continue. Veerabhadra Rao garu, please initiate your discussion…..Enough is enough. You have taken-up the matter. డిస్కషన్ జరిగితే సభకు గౌరవం ఉంటుంది. సుబ్బారెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఈ శాసన మండలి గౌరవాన్ని కాపాడాలి కదా!

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఎస్సీల ఎ,బి,సి వర్గీకరణ గురించి మాట్లాడడానికి అనుమతించాలి.

మిస్టర్ ఛైర్మన్ : రాజేశ్వర రావు గారూ, 20 నిమిషాల తరువాత సభకు వచ్చారు. I am not allowing.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, దివంగత రాజశేఖర రెడ్డి గారు ఎస్సీల వర్గీకరణ విషయంలో అసెంబ్లీలో రిజల్యూషన్ పాస్ చేసి పార్లమెంట్‌కు పంపించారు. కృష్ణ మాదిగ చావు బ్రతుకులలో ఉన్నారు. దీనిపై ఇంతకు ముందే రిజల్యూషన్ పాస్ చేశారు.

MR CHAIRMAN: Pochim Reddy garu, please take your seat…. Rajeshwar Rao garu, you have mentioned enough, out of the way I allowed it. I am not allowing any more.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, రెండే రెండు నిమిషాలు సమయాన్ని ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : అంతా డిస్కషన్ అయిపోయిన తరువాత, you have taken up this matter at 10.20 am. What is this?

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, కృష్ణ మాదిగ ఆపదలో ఉన్నారు. బర్నింగ్ ఇష్యు ఇది. ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి. ముఖ్య మంత్రి గారి చేత రిప్లయ్ వచ్చేటట్లు చూడండి.

మిస్టర్ ఛైర్మన్ : రాజేశ్వర రావు గారూ, మీరు మెన్షన్ చేయగానే ఇక్కడ ఎవరు రిప్లయ్ ఇస్తారు?

ఉ. 10.20

శ్రీ బి. మోహన్ రెడ్డి : కాంట్రాక్ట్ లెక్చరర్స్ గురించి మంత్రిగారిచేత స్టేట్‌మెంట్ ఇప్పించండి సార్.

MR CHAIRMAN: I will take-up the matter under 311. I have already given permission to post it under 311. It will be posted on 13.12.2010.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, గౌరవ సభ్యుల నిరాహార దీక్ష విరమించుకోమని ప్రభుత్వం తరఫున మంత్రిగారు అప్పీల్ చేస్తే బాగుంటుంది.

MR CHAIRMAN: He has already gone to discuss with the Chief Minister. Veerabhadra Rao garu, please proceed….Mohan Reddy garu, I know your timings…ఇప్పటికే ఇరవై నిముషాలు అయింది. We have dispensed with the Question Hour, only to save time and give more time on the subject.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన మంత్రి ఒక్కరు కూడా ఇప్పుడు ఈ సభలో లేరు. వారు కూడా ఒకరు సభలో ఉంటే బాగుంటుంది. ఆంధ్రా, రాయలసీమ......

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు డిస్కషన్ దానికి సంబంధించి కాదు, ముందు దాడి వీరభద్ర రావుగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, కాంట్రాక్ట్ లెక్చరర్స్ గురించి మంత్రులను చెప్పమనండి సార్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గ్రూప్ ఏ, గ్రూప్ బి మినిస్టర్స్ విషయంలో క్లారిఫికేషన్ తీసుకుని వచ్చేసరికి కొంత డిలే జరిగింది. మంత్రులు బయలుదేరారు. వస్తున్నారు సార్.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఇంతకు ముందు మంత్రిగారు ఒక రకంగా చెప్పారు. ఇప్పుడు లక్ష్మీనారాయణ గారు మరో రకంగా చెబుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మొదటి రోజు కదా! కొంచెం అడ్జస్ట్ చేసుకోండి. ఎవరూ అంతరాయం కలిగించవద్దు .

<u>లఘు చర్చ</u>

<u>"రాష్ట్రంలో ఇటీవలి వరదలు, భారీ వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల" పై</u>

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇటీవల జరిగినటువంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతాంగం నష్టపోయినటువంటి విషయాలను గురించి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, క్వశ్చన్ అవర్‌ను కూడా వాయిదా వేసి చర్చ జరపవలసిందిగా మిమ్మల్ని కోరాము. దానిపై మీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించి ఈ చర్చను టేకప్ చేసినందుకు తమకు మా అభినందనలను తెలియచేస్తున్నాము. ఇటువంటి సీరియస్ మాటర్‌ను చర్చించేటప్పుడు కౌన్సిల్‌లో మంత్రుల యొక్క కనీస హాజరు గురించి మా కంటే ముందు మీరే అడిగారు. ఇవాళే కాదు, మంత్రులలో ఎందుకో కౌన్సిల్ పట్ల ఇదే నిర్లక్ష్య ధోరణి చాలా స్పష్టంగా కనబడుతున్నది.

మిస్టర్ ఛైర్మన్ : మొదటి రోజు కదా. ఏ గ్రూప్, బి గ్రూప్ విషయంలో కాస్త కన్ఫ్యూజన్ వచ్చినట్లుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : శ్రీ వట్టి వసంతకుమార్ గారు ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఉన్నాము, రాలేకపోయామని చెప్పారు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు ఏ గ్రూప్‌లో ఎవరు ఉన్నారనే విషయం తెలియక రాలేదని అన్నారు. ఒక నిజాన్ని సభకు చెప్పే విషయంలో ఈ విధంగా చెయ్యడం వల్ల సభను తప్పుదోవ పట్టించడం మంత్రులకు తగదు. ఈ విధానం సరైనది కాదని మనవి చేస్తున్నాను. కొత్త మంత్రులు వచ్చారు, సంతోషం బాగా పనిచేస్తారని ఆశిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అవును. మీరు వెల్‌కమ్ చెప్పండి. మన సభకు పెద్దలైన శ్రీ కె. రోశయ్యగారు కూడా ఇక్కడే ఉన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మొత్తం పదిహేను శాతంలో, పది శాతం అసెంబ్లీ నుండి అయిదు శాతం కౌన్సిల్ నుండి మంత్రివర్గంలోకి తీసుకుంటే పద్ధతి ప్రకారం బాగుండేది. ఇదేమీ స్టాట్యుటరీ కాదు, కానీ పద్ధతిగా ఉండేది. ఆ విధంగా చేస్తే కౌన్సిల్‌కు తగిన గౌరవం ఇచ్చినట్లుండేది. గతంలో కౌన్సిల్ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిగా చేసిన వాళ్లు ఉన్నారు. ఒక్కరికి కూడా ఇవ్వలేదు. వై.యస్. వివేకానందరెడ్డి గారిది కౌన్సిల్ కోటా కాదు, వేరే కోటాలో ఇచ్చారు. శ్రీ గురజాడ అప్పారావు గారి కన్యాశుల్కం నాటకంలో అగ్నిహోత్రావధానులు, " తాంబూలాలు ఇచ్చాను, తన్నుకు చావండి " అన్నట్లుగా గౌరవనీయులు శ్రీ కె. రోశయ్య గారు గవర్నర్ గారికి ఒక ఉత్తరం ఇచ్చి, ఇంక తన్నుకు చావండి అన్నారు. మన రాష్ట్రానికి ఓగ్ని, జల్, లైలా తుఫానులు వచ్చినట్లుగానే కాంగ్రెస్ పార్టీలో ముజ్జు తుఫాను వచ్చి పడింది. మంత్రి పదవులు వచ్చిన వాళ్లు సంతోషపడలేదు, రానివాళ్లు సంతోషపడలేదు. కాబట్టి, ఇంకొంచెం సమయం పడుతుంది.

ఇటీవల సుమారుగా అక్టోబరు నుండి ఇప్పటివరకూ వరుసగా విపరీతమైన స్థాయిలో భారీ వర్షాలు పడ్డాయి.

ఉ. 10.30

సహజంగా వర్షాలు రావడమే లేదు, తుఫానులే వస్తున్నాయి. తుఫాను వస్తేనే భారీ వర్షాలు రావడం, దానివల్ల పంటలు నష్టపోవడం అనేది జరుగుతోంది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతటి నష్టం ఈ రాష్ట్ర రైతాంగానికి రావడం జరిగింది. ఈ ప్రాంతం, ఆ ప్రాంతమని వదిలేయాల్సిన పని లేదు, ప్రతి ప్రాంతంలోనూ, సుమారుగా 14 జిల్లాలలో ఈ భారీ వర్షాల వలన నష్టపోయినటువంటి రైతాంగం వాళ్లు అసలు ఎలా బ్రతకాలా అన్న ఆలోచనలో పడే పరిస్థితులు ఈరోజు ఉన్నాయి. ఇక, జల్ తుఫాన్ వచ్చిన సందర్భంలో రమారమి 30 లక్షల ఎకరాల పంట నష్టపోయిందని అంచనా వేయడం జరిగింది. ఇందులో రమారమి రెండు లక్షల ఇళ్లు పూర్తిగా నష్టపోయి, రెండు వేల చెరువులు తెగిపోయినాయి, సుమారుగా 20వేల ఇళ్లు దెబ్బతిన్నాయి. శ్రీ రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందులో సుమారుగా రూ.6,350 కోట్లు నష్టం వచ్చిందని, 65 మంది చనిపోయారని కేంద్రానికి ఒక ఉత్తరం వ్రాశారు. సుమారుగా 2.77 లక్షల హెక్టార్లలో పంట నష్టం వచ్చినట్లుగా మేము ప్రెస్‌లో చూడడం జరిగింది. అయితే, ప్రభుత్వం ఇచ్చిన రిప్లై చూసినట్లయితే, 22 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెపుతున్నారు. అప్పటికీ, ఇప్పటికీ కొంత క్లారిటీ కన్పిస్తోంది. చనిపోయిన వాళ్లు బ్రతికి వచ్చారా అన్న సందేహం కన్పిస్తోంది. ఈ లెక్కలలో కూడా అవకతవకలు కన్పిస్తున్నట్లుగా ఉంది. ఏది ఏమైనప్పటికీ మాత్రం

తేరుకోలేనటువంటి నష్టం జరిగింది. దురదృష్టవశాత్తూ, సుమారు ఆరు సంవత్సరముల నుంచి 14 పర్యాయాలు రాష్ట్రంలో కరవులు, తుఫానులు, భారీ వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడ్డాయి. 2009 సంవత్సరం నుంచి కూడా ఆరు పర్యాయాలు మన రాష్ట్రం ఎక్కువుగా ప్రకృతి వైపరీత్యాలకు గురికావడం జరిగింది. ఇది ఏ ప్రభుత్వానికి అయినా బాధే. ఈ ఆరు సంవత్సరాలలో సుమారుగా ఎనిమిది వందల మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విధంగా రైతులు ఎక్కడికక్కడే పంట చేతికి వస్తుంది అన్న సమయంలో ఆ పంట చేతికి రాకుండా పోవడం అనేది జరుగుతోంది. రెండు, మూడు రోజుల క్రితం కురిసిన వర్షాల వలన కూడా పంటలు బాగా దెబ్బతిన్నాయి. మిగిలిన పంట 25 శాతం అయినా సరే దానిని కోసి, కుప్పలు పెట్టుకుని, నూర్చుకుందామనుకుంటున్న సందర్భంలో ఈ వర్షాల వలన కొన్ని ప్రాంతాలలో పంట నీళ్ళకు కొట్టుకుపోయి, కొన్ని చోట్ల నీళ్ళలో నానిపోయి, ఎందుకూ పనికిరాకుండా కుళ్ళి పోయే పరిస్థితి వచ్చింది. ఆ పంట ఎండబెట్టడానికి కూడా వీలు లేని పరిస్థితి వచ్చింది. ఈ విధంగా రైతుకు చేతికి అందిన కనీస పంటలో 75 శాతం పంట పోయి, మిగిలిన 25 శాతం పంట అయినా దక్కుతుంది అనుకుంటే, ఆ పరిస్థితి కూడా లేకుండా పోయింది. అయితే, ప్రకృతి వైపరీత్యాలలో రైతు అధికంగా నష్టపోవడం అనేది జరిగింది. అయితే, రైతు ఆశించే సహాయ కార్యక్రమాలు ప్రభుత్వం నుంచి ఆశిస్తారు. కనీస సహాయ కార్యక్రమాలు ఈ సమయంలో రైతుకు అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ రైతుకు అందవలసిన సహాయంలో మాత్రం అధికారులు వైఫల్యం చెందారని చెప్పక తప్పదు. నిబంధనలు ఉన్నాయి, పనిచేస్తున్నామని చెప్పారు. గతంలో రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఇంటి దగ్గర పడుకోకుండా, సెక్రటేరియట్‌లోనే పడుకుని, మానిటర్ చేశారు. కానీ, క్రింద ఉండే అధికారులు ఎంతవరకూ పని చేశారు? ఈ నిబంధనలను ఎంతవరకూ పాటించారు? మాకు తెలిసినంతవరకూ ఎక్కడో తప్ప, నిబంధనలను అమలు చేయడంలో కానీ, రిలీఫ్ యాక్టివిటీసును చిత్తశుద్ధితో అమలు జరపడానికి తగినటువంటి చర్యలు తీసుకోవడం అనేది జరగలేదు. ప్రతిదానికి రిస్ట్రక్షన్స్ వచ్చాయి. మాకు ఒక అనుమానం వచ్చింది, అదేమిటంటే, ప్రభుత్వానికి ఏదైనా ఆర్థిక ఇబ్బంది ఉందా? ఎందుకు ఆర్థిక ఇబ్బంది వచ్చింది, అందువలనే అధికారులు సకాలంలో ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారా అనేవి. ఉదాహరణకు విశాఖ జిల్లాలో క్యాంపులు నిర్వహించారు. ఆ క్యాంపులలో ఉదయం నుంచి రాత్రివరకూ నిర్వహించిన దానిలో ఉదయం అల్పాహారం, తేనీరు ఇవ్వలేదు. మధ్యాహ్నం భోజనం పెట్టలేదు. చిన్న ప్యాకెట్‌లో సాయంత్రం నాలుగు గంటలకు భోజనం ఇచ్చారు. తిరిగి రాత్రికి ఏమీ ఇవ్వలేదు. అంటే, ఒక రోజులో 100 గ్రాముల ఆహారం ఉన్న ప్యాకెట్‌ను మాత్రమే ఆహారంగా ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా, పట్టించుకునే నాథుడు లేడు. క్యాంపులో భోజనం పెట్టే విషయంలో కూడా అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటే, వీరిని ఏం చెయ్యాలి సర్? ఈ అధికారులను ఉరితీస్తే తప్ప మరొక పనిష్మెంట్ ఉండేటటువంటి పరిస్థితి ఉండదు. ఇంత దారుణంగా, మానవత్వం అనేది లేకుండా ప్రవర్తించే అధికారుల మీద ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తేనే తప్ప వీళ్ళల్లో మార్పు వచ్చే పరిస్థితి ఏ మాత్రం కనిపించడంలేదు. అదేవిధంగా, ఇళ్ళల్లో నీళ్ళు వచ్చిన వారికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా ఇవ్వండని చెప్పారు. There are no restrictions అని చెప్పారు. చెప్పిన తరువాత అధికారులు బాధితుల దగ్గరకు వెళ్ళాలి, కానీ, నీళ్లు వచ్చినప్పటికీ కూడా అటువంటి

ఇళ్ళను గుర్తించకుండా, వారికి కనీసం బియ్యం, కిరోసిన్ ఇవ్వడంలో వాళ్ళకు ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం జరగలేదు. ఎం.ఆర్.ఓ.లు ఫీల్డులోకి వెళ్ళి పరిస్థితిని చూడవలసిన అవసరం ఉంది. అక్కడ ప్రజలకు ఎంత నీళ్లు తోడినా, నీళ్లు బయటకు పోయే పరిస్థితి లేదు, పిల్లలతో ఉంటున్నారు. వంట చేసుకోవడానికి వీలు లేదు, వండినా నీళ్ళల్లో ఎలా వండుకుంటారు? పొయ్యి వెలిగే పరిస్థితులు కూడా ఉండడం లేదు. అటువంటి పరిస్థితులలో రైతాంగం నానా బాధలు పడేటటువంటి పరిస్థితి సాధారణ ప్రజలకు కూడా ఉంటోంది. ఇందులో దళితులు, చేనేత మత్స్యకారులు సామాన్య ప్రజానీకం, నానా ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : (నామినేటెడ్) అధ్యక్షా, అధికారులను ఉరితీయాలనే పదం సరైనది కాదు. అధికారులు మంత్రుల ఆదేశాల ప్రకారం పనిచేస్తూ ఉంటారు. They are also responsible for it. ఆ పదం ఎంతవరకూ కరెక్టో ఒకసారి చూడండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, చైనాలో కూడా ప్రభుత్వం సఫర్ అవకుండా ఉంది అంటే, పనిష్మెంట్లు ఎక్కువగా ఉండడం వల్లే ప్రభుత్వాలు సక్సెస్‌ఫుల్‌గా పనిచేస్తున్నాయి. ఇక్కడ పనిష్మెంట్లు లేకపోవడం వల్లే, ఉరితీస్తామంటే, శాసన మండలి సభ్యులు లేచి అభ్యంతరం పెడుతున్నారంటే, that is the protection for the officials.

MR. CHAIRMAN: I am not allowing, please take your seats.
శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : చైనాలో పనిష్మెంట్లు...

శ్రీ దాడి వీరభద్ర రావు : ప్రభాకర్ గారు మంత్రి కాదు, ముఖ్యమంత్రిగారు వస్తారు, సమాధానం చెపుతారు. ప్రతిదానికీ మీరు లేచి మాకు సమాధానం చెప్పవలసినటువంటి అవసరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ జూపూడి ప్రభాకర్ రావును ఉద్దేశించి) తీవ్రత అని చెప్పారు కదా. ఉరితియ్యాలంటే దానికి లా ఉంది, కోర్టు ఉంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, పనిష్మెంట్లు చట్టంలో మార్పు చేయవలసిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ జూపూడి ప్రభాకర్ రావును ఉద్దేశించి) వారు చెప్పింది ఏమిటంటే, ఉరితియ్యామన్నారంటే తీవ్రమైనటువంటి శిక్షలు అని. దీనిని సభ అర్థం చేసుకుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎస్.ఎస్... అందుచేత, శిక్షలు అనేవి లేకపోవడం వల్ల, అధికారులు విశృంఖలంగా, పని చేయకపోయినా నన్నెవరూ ఏమీ చెయ్యలేరు, కాపాడేటటువంటి వారు ఎవరో ఒకరు ఉంటారు అనే భావంతో, ధైర్యంతో వారు విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడంలో చాలామంది విఫలమవుతున్నారు, ఎవరో కొద్దిమంది మాత్రమే పనిచేస్తున్నారు. అందుచేత, ఇటువంటివారిపై తగినటువంటి నిఘా ఉండి, వారి మీద సరైన చర్యలు తీసుకుంటే తప్ప, ఇటువంటి రైతులకు కానీ, ఇతరులకు కానీ ఎటువంటి సహాయ కార్యక్రమాలు జరిగే పరిస్థితి ఉండదు. ఎన్ని చట్టాలు ఉన్నా, కాగితం మీద ఉండడమే తప్ప, అమలు జరిగే పరిస్థితి ఏమాత్రం ఉండదు. కొన్ని ప్రాంతాలలో సామాన్య ప్రజలకు తిండి ఉంటుంది తప్ప ప్రయోజనం ఉండదు.

అటువంటి వారికి పని చేసుకోవడానికి కూలి పని కూడా ఉండదు. అటువంటి వారికి 10 కేజీల బియ్యం కాకుండా, 20 కేజీల బియ్యం ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది. అది కూడా ఇవ్వలేదు. ఇచ్చే పరిస్థితి లేదని చెపుతున్నారు. అక్కడవాళ్లు రెండు, మూడు రోజుల పాటు తిండి కూడా లేని పరిస్థితులలో వాళ్లు ఉంటున్నారు. ఇలా లాప్సెస్ జరిగాయి. అలాగే, మత్స్యకారులు వృత్తిదారులు అయిపోయారు. ఈరోజున ఆపద ఏవిధంగా వస్తుందనే ఆందోళనలో వారు ఉన్నారు. ఇందులో చేతివృత్తుల వారు, దళితులు ఉన్నారు. వీరందరికీ పనిచేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితులలో ఉన్నారు. ఏదిఏమైనప్పటికీ కూడా, వీటిని అమలుజరపడంలో సరైన చిత్తశుద్ధి ప్రభుత్వంలో కాని, అధికారుల్లో కాని ఎక్కడా కన్పించడం లేదు. కాబట్టి ప్రభుత్వం పూర్తి స్థాయిలో బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఈరోజు వరకూ నష్టాలను అంచనా వేసే విషయంలో ఇంతవరకూ ఎన్యూమరేషన్ చేయలేదు. ఈ ఎన్యూమరేషన్ చేసే విధానం ఏమిటి, ఎందుకు చేయలేదు? ఊరికే నామినల్‌గా కొన్ని గ్రామాలకు వెళ్ళారు, ఏదో చూసేసి, వ్రాసుకోమన్నారు. ఆ గ్రామంలో ఉన్న పెద్దలు కొందరిని చూసేసి, అధికారులు వ్రాసేసుకుంటున్నారు. అందులో రైతాంగం అంటే ఏమిటో తెలియని, ఆదర్శ రైతు అని రైతు కాని వారిని పెట్టారు. అటువంటి వారు ఏది చెపితే, అధికారులు ఆ లిస్టులో వ్రాసేస్తున్నారు.

ఉ. 10 . 40

నిజమైన రైతులు, నష్టపోయిన రైతుల పేర్లు రాయమని చెబితే, భూమిలేని వారు, కౌలుచేసుకునే వారు, రైతు కానివారి పేర్లు రాసిఇచ్చి వారికి నష్ట పరిహారం ఇప్పించిన పరిస్థితి ఉంది. వాటిపై ఫిర్యాదులు కూడా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. నిజమైన, నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఇప్పుడు కూడా అదే తోవలో నడుస్తున్నారు. అధికారులు దగ్గరుండి సర్వే చేసే విధానం ప్రభుత్వం చేయించాలి. జిల్లా కలక్టరు వచ్చిచూచి దగ్గరుండి పరీక్షించి ఆ పంట పనికిరాదని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ విధంగా చేసిన ఆదర్శరైతుపై కేకలువేసి తీసివేయాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇచ్చి 15 రోజులైనా కూడా ఆయనను ఇంతవరకు తొలగించలేదు. పైగా ఆ ఆదర్శరైతు, నష్టపోయిన పంటలను రాసేప్పుడు, కలక్టరుగారు రాయమన్నాకూడా రాయకుండా, రాయను, ఏమిచేస్తారో చూద్దామని చెప్పడం జరిగింది. చివరకు రాయలేదు. ఇటువంటి సిస్టం ఫ్రెయిల్ అయింది. జిల్లా కలక్టరు చెప్పినా చేయనపుడు, యంత్రాంగం ఎట్లా చేస్తారు చెప్పండి. ఆ గ్రామం పేరు కూంద్రం, ఆయనపేరు తెలియదు. చాలా ఓపికగా ఇటువంటి వాటిపై సర్వేచేసి అసలైన బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. చట్టసభలలో కూర్చుని మాట్లాడుతారు. హామీలు ఇస్తారు, జివోలు ఇస్తారు. వాటిని అమలుచేసే వారు కావాలి. అమలుచేయకపోవడం వలన మేలు జరిగే పరిస్థితి ఉండదు అని చెప్పే పరిస్థితి ఉంది. కేంద్ర నిబంధనల ప్రకారం చూస్తే కొన్ని రెస్ట్రిక్షన్స్ రిలాక్స్ చేయాలి . వీటిని కనీసం పార్లమెంటరీ కమిటీ వచ్చి రిలాక్స్ చేస్తే తప్ప లాభం లేదు. ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి కూడా కొన్ని నిబంధనలను సవరించి సత్వరంగా స్పందించే పరిస్థితి లేదు. పంట నష్టపరిహారం చెల్లించడానికి ఎన్యూమరేషన్ క్లియర్ చేయించాలి . కేంద్ర నిబంధనల ప్రకారం పూర్తిగాపోయిన పక్కా ఇండ్లకు రూ. 35 వేలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా ఎక్కడా ఇవ్వడంలేదు,

రు. 10 వేలు ఇచ్చే పరిస్థితి ఉంది. పాక్షికంగా పోయిన గృహాలకు రూ. 10వేలు ఇవ్వాలని కేంద్ర నిబంధన ఉన్నప్పటికీ రూ. 4 వేలు మాత్రమే ఇస్తున్నారు. వాటిని పెంచి కేంద్ర నిబంధనల ప్రకారంగ స్ట్రిక్ట్‌గా ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరచాలని డిమాండ్ చేస్తున్నాను. నష్టపరిహార రేటుకూడా పెంచి ఇప్పించాల్సిన అవసరం ఉంది. రైతు ఎటువంటి పంటయినా సరే ఒక ఎకరానికి పెట్టుబడి పెట్టడానికి కనీసం రూ.10 వేల నుండి రూ.15, 20 వేలవరకు అవసరం ఉంది. అతనికి ఇచ్చే నష్ట పరిహారం నిజంగా చెల్లించితే కూడా సరిపోని పరిస్థితి ఉంది. కాబట్టి నష్ట పరిహారం రేటు పెంచాలి. ఎకరానికి రూ. 10 వేలు వంతున నష్టపరిహారం చెల్లించితే తప్ప లాభం లేదు. మళ్లీ కాస్త నిలబడి పోయిన పంట వేసుకోడానికి అవకాశం ఉందో లేదో తెలియదు. ప్రకృతి ఎంతవరకు సహకరిస్తుందో తెలియదు. బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదు. విత్తనాలు, ఎరువులు సేకరించుకోవడంలో కూడా చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. వాటిని సరిచేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా వాటిని పెంచాలని కోరుతున్నాను .

ప్రభుత్వం గమనించితే, ఈ ఆరు సంవత్సరాలలో 14 ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి. సుమారు రూ. 42,553 కోట్ల సహాయం కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. డా. రాజశేఖర రెడ్డిగారు, రోశయ్యగారు రెండు సార్లు అడిగారు. కేంద్రం దఫదఫాలుగా ఇచ్చిన డబ్బు రూ. 1994 కోట్లు మాత్రమే. అంటే 4.68 శాతం మాత్రమే మనం అడిగిన దాంట్లో కేంద్రప్రభుత్వం విడుదల చేసిందనే విషయం తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మీద ఆధారపడి ఉంది. రెండు పర్యాయాలు కేంద్రప్రభుత్వం ఏర్పడిందంటే ఆంధ్రప్రదేశ్‌లో వారికి వచ్చిన వోట్లతో ఏర్పడింది. 33 పార్లమెంటు సీట్లు ఇక్కడనుండే గెలిపించి పంపడం జరిగింది. అయినా రాష్ట్రానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కేంద్రప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదు? ప్రకృతి వైపరీత్యాల నిధులు ఎన్‌సిఎఫ్‌ని ఒకసారి చూస్తే మహారాష్ట్రకు ఈ ఐదు సంవత్సరాలలో రూ. 1598 కోట్లు ఇచ్చారు. తమిళనాడుకు రూ. 1654 కోట్లు ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రానికి రూ. 2596 కోట్లు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1056 కోట్లు ఇచ్చారు. చాలా క్లియర్‌గా తేడా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ నిర్లక్ష్యానికి గురి కాబడుతున్నదనేది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్రప్రభుత్వానికి మాత్రం రాష్ట్రప్రభుత్వంపై విశ్వాసం లేక ఇవ్వడంలేదా? మనం చెప్పే లెక్కలు తప్పు అని ఇవ్వడంలేదా? ఇచ్చినా ఇవ్వకపోయినా ఫరవాలేదు వోట్లు వేస్తారు అనే తలంపుతో మనకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడంలేదా? లేక పొలిటికల్‌గా మన ప్రెజర్ తగ్గిందా? మన పార్లమెంటు సభ్యులు ఏమి చేస్తున్నారు? పార్లమెంటులో నిద్రపోతున్నారు, నిద్రలేవండని టివిలలో చూపిస్తున్నారు. అయినా నిద్ర లేవడంలేదు. పైగా కేంద్రంపైన వొత్తిడి తెస్తేతప్ప నిధులు ఇచ్చే పరిస్థితి ఏమాత్రం లేదు. ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లాలో వరదలు చూడడానికి వెళ్లి రూ. 1400 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు . మీ చేతిలో ఉన్నది ఇస్తామని చెప్పారా, లేక కేంద్రంపైన ఆధారపడి చెప్పారా? కేంద్రంపైన ఆధారపడకుండా ఎంత ఇస్తారు? మా రాష్ట్రప్రభుత్వం తరఫున ఇంత ఇస్తాము, కేంద్రం ఇస్తే ఇంత ఇస్తాము, కేంద్రం ఇవ్వకపోతే ఇంత ఇవ్వము అని స్పష్టమైన క్లారిటీ రాష్ట్రప్రభుత్వం ఇస్తే మిమ్మలను తప్పు పట్టము . వాళ్లు ఏమిచేస్తారు, దగ్గర వుంది ఇస్తారు, మిగిలింది

తేలేకపోయారు అనే అవగాహనకు రావడం జరుగుతుంది. లేకపోతే ఆశలు పెట్టుకుని ఆకాశం వరకు ఆలోచించడం జరుగుతుంది. నా ఇంటికి సహాయం వస్తుంది అని చూస్తున్నారు. ఇల్లుపోయే పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. దీనికి క్లారిటి ఇవ్వాలని కోరుతున్నాను.

కృష్ణాజిల్లాలో తుఫానులు వచ్చినపుడు ప్రధానమంత్రిగారు రూ.1000 కోట్లు ఆర్థికసహాయం ప్రకటించారు. అది ఇంతవరకు పూర్తిగా అందలేదు. అందులో విడుదల అయింది రూ. 606 కోట్లు, రూ. 500 కోట్లు ఒకసారి, రూ. 106 కోట్లు రెండవసారి మొత్తం రూ. 606 కోట్లు విడుదల అయింది. రూ. 394 కోట్లు ప్రధానమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ఇంకా విడుదల కావలసి ఉంది. ప్రధానమంత్రి రాష్ట్రానికి వచ్చి హామీ ఇచ్చినా నెరవేరని పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రప్రభుత్వం ఏమి అన్యాయం చేసింది? కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రప్రభుత్వం వల్లనే నిలబడింది. అందుకు బదులుగ, ప్రధానమంత్రిగారు ఇచ్చిన నిధులు ఎందుకు రావడంలేదు? ఎందుకు వైఫల్యం చెందుతున్నాము? 2006 లో కృష్ణా, గోదావరి వరదలు వస్తే, గోదావరి కరకట్టలు పటిష్టపరచడానికి రూ.3644 కోట్లు వైఎస్ఆర్ గారి టైంలో రాష్ట్రప్రభుత్వం కోరింది. ఇంతవరకు ఒక్కపైసా కూడా విడుదల కాలేదు. కష్ణా, గోదావరి వరదలు వచ్చినపుడు ఏమి ఇచ్చారో మీకు తెలుసు. ఎంతోమంది బీభత్సంగా వచ్చిన ఆ వరదలకు నష్టపోయారు. మరొకసారి వరదలు రాకుండా, వరద తాకిడికి జిల్లాలు గురికాకుండా చూడడానికి 35 కిలోమీటర్లు రక్షణ గోడలు నిర్మాణం కోసం, రూ. 445 కోట్లు అంచనా వేశారు. దానికి ఆమోదం తెలుపుతూ, వై ఎస్ ఆర్‌గారు భూమిపూజ కూడా చేశారు. ఆ భూమిపూజ మిగిలింది తప్ప ఒక్కరూపాయి వర్క్ చేసిన పరిస్థితి లేదు. దానికి కూడా కేంద్రప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాలేదు. ముఖ్యమంత్రిగారు వెళ్లారు, రోశయ్యగారు వెళ్లారు, అయినా ఫలితం కనిపంచలేదు. మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాల్లో వరదలు వచ్చినపుడు 1130 ఇండ్లు మంజూరుచేశామని ప్రకటించారు. అది మీ జిల్లా. ఒక్కటి అయినా కట్టారా? గత ఏడాది వరదలలో 98 మంది మరణిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 1లక్ష ఎక్స్‌గ్రేషియా ఎనౌన్స్‌చేస్తే, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి రూ. 1 లక్ష ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.11 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించారు. కేంద్రప్రభుత్వం చెల్లించాల్సిన రూ.11 లక్షలు ఇంతవరకు చెల్లించలేదు. కేంద్రప్రభుత్వం నుండి రావలసిన పిఎంఆర్ఎఫ్ ఈరోజువరకు రాలేదు. రానందువలన ఆ డబ్బు చెల్లించలేదు. దానికి రాష్ట్రప్రభుత్వం మిగిలిన బ్యాలెన్స్ వేసి చెల్లించాల్సిన అవసరం ఉంది. అది చెల్లించడానికి తగినచర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.50

ఇప్పుడు ధాన్యం విషయానికి సంబంధించి పంటల వారీగా చూసినట్లయితే, తడిసిపోయిన ధాన్యం కాని, లేక ఇతర ధాన్యాలు కాని సుమారుగా ఎనిమిది లక్షల టన్నుల ధాన్యం కొనేవారు లేక, రూ.600 నుంచి రూ.900 దాటి సేల్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రోజు ధాన్యం యొక్క రంగు మారడం జరిగింది. తడిసిపోయిన ధాన్యం కొనుగోలు కోసం రైతులు తాపత్రయపడుతున్నారు. రైతులు పోయిన పంట పోయింది, వున్న ధాన్యాన్ని అమ్మి కొంతైనా సొమ్ము చేసుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వం దానిని కొనదు, అమ్ముకోడానికి

ఎక్స్‌పోర్ట్ పర్మిషన్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనిమీద రైతులు ఆందోళన చేయడం జరుగుతోంది.

పంజాబు రాష్ట్రంలో అయితే నాన్ బాసుమతి రైస్ క్రింద సన్న బియ్యాన్ని ఎక్స్‌పోర్ట్ చేయడానికి అనుమతినివ్వడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగానే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇక్కడ బియ్యాన్ని బయటకు పంపించినట్లయితే వారికి కొంత రేటు వచ్చే పరిస్థితి వుంటుంది. ఈ రోజు తౌడు, నూకల రేట్లు చాలా ఎక్కువగా వున్నాయి. వంట చెరకు రూ.1800, చెరకు పిప్పి రూ.1600, తౌడు రూ.1200, నూకలు రూ.1250 కు అమ్ముతూ వుంటే, వరి రూ.1600 లకు అమ్ముతూ వుంటే, ధాన్యం మాత్రం కేవలం రూ.600 నుంచి రూ.900 వరకూ మాత్రమే అమ్మే పరిస్థితి వస్తోంది. ఇంత దురదృష్టకరమైన వాతావరణం వరి పండించే రైతుకు ఎప్పుడూ రాలేదు. అందుచేత వరి పండించే రైతును ఆదుకోవాలి.

ఇంక డ్యామేజ్‌ను గురించి గతంలో ప్రభుత్వం చెప్పడం జరిగింది. డ్యామేజ్ 3 శాతం అయితేనే కొంటామని చెప్పారు. తరువాత 4 శాతానికి పెంచామని చెప్పడం జరిగింది. దానిని 6 శాతానికి పెంచడమే కాదు, డ్యామేజ్ అనే దానికి లిమిటేషన్లు పెట్టకుండా రైతు దగ్గర వుండే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం కొన్నా సరే, లేక కేంద్ర ప్రభుత్వం చేత కొనిపించినా సరే, ఆ నిర్ణయం తీసుకునే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికే వదిలిపెడుతున్నాము, రైతుల దగ్గర వున్న ధాన్యాన్ని కొనుక్కునేలా చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఐకెపి, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ చేత కొంత కొనుగోలు చేయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. ప్రభుత్వం భారీ స్థాయిలో దీనిని ఒక ఉద్యమంగా చేసుకుని చేస్తే తప్ప ప్యాడీ క్లియర్ అయ్యే పరిస్థితి వుండదు.

2003వ సంవత్సరంలో మండలాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా కొనుగోలు కేంద్రాలను పెట్టి కొనుగోలు చేయించవలసిన అవసరం వుంది. ఇక ప్రొక్యూర్‌మెంట్‌లో ప్రాబ్లమ్స్ వచ్చాయి. ఇతర రాష్ట్రాలలో పండించిన గోధుమలు, ఉప్పుడు బియ్యం, వంటి ఉత్పత్తులతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న గోడౌన్స్ నిండిపోయాయి. అందువల్ల మన రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని ఇక్కడ స్టోర్ చేయడానికి గోడౌన్లు ఖాళీ లేని పరిస్థితికి రావడం జరిగింది.

గోడౌన్స్ నిర్మాణం విషయం చూసినట్లయితే, కేంద్రం ఆ విషయంలో కూడా వివక్ష చూపిస్తోంది. తమిళనాడుకు 25 లక్షల టన్నుల స్టోరేజ్ కెపాసిటీ వుండే గోడౌన్లను మొన్న మంజూరు చేసారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేవలం 4 లక్షల టన్నుల స్టోరేజ్ కెపాసిటీ వుండే గోడౌన్లను మాత్రమే మంజూరు చేసారు. ఈ విషయంలో కూడా మన రాష్ట్రం పట్ల కేంద్రప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి, పక్షపాత వైఖరి కనపడుతోంది. ఏది ఏమైనప్పటికీ కూడా ఈ ధాన్యాన్ని ఇమ్మీడియట్‌గా ప్రొక్యూర్ చేయడానికి తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

పంజాబ్, హర్యానా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో నిబంధనలను సడలించి రైతులకు న్యాయం చేయడం జరిగింది. పంజాబు రాష్ట్రంలో రూ.19000 కోట్ల నిధులను ఆర్‌బిఐ నుంచి అప్పు

తీసుకుని ఏజన్సీల ద్వారా కొనుగోలు చేసి, రైతులకు రిలీఫ్ ఇవ్వడం జరుగుతోంది. కొనుగోలు చేసిన 3 రోజుల లోపలే రైతులకు పేమెంట్ చేసే విధానాన్ని పంజాబ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. మన ప్రభుత్వం వాటిని బాగా స్టడీ చేసి, ఇక్కడ కూడా అటువంటి విధానాలను ప్రవేశపెట్టి రైతులకు ఇమ్మీడియట్‌గా రిలీఫ్ ఇచ్చి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి : లైలా గురించి చెప్పరేం

శ్రీ దాడి వీరభద్రరావు : లైలా, మజ్నూ అన్నీ కలిసే వుంటాయి. ఎందుకంటే రైతుకు ఎప్పుడైనా నష్టమే జరిగింది తప్ప లాభం జరిగిన పరిస్థితి లేదు. వరికి కనీస మద్దతు ధరను రూ.1030లకు పెంచడం జరిగింది. అయితే దానిని ఇంకా పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 బోనస్ క్రింద ప్రకటిస్తే రైతుకు కొంత రిలీఫ్ వస్తుంది కాబట్టి ఆ విధమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇకపోతే చెరుకు సాధారణంగా దెబ్బ తినదు. కాని ఈసారి వచ్చిన వర్షాలకు చెరుకు కూడా బాగా దెబ్బ తింది. నీటి ముంపు ఎక్కువగా రావడం వల్ల, చెరుకు పంటకు కూడా నష్టం జరిగింది. చెరకు రికవరీ పడిపోయే పరిస్థితి వచ్చింది. ఉత్పత్తి పడిపోయే పరిస్థితి కూడా రావడం జరిగింది. ఇంకొక రెండు మూడు రోజులపాటు చేళ్లలోని నీటిని బయటకు పంపించకపోతే, ఎర్ర తెగులు వ్యాధి వచ్చే పరిస్థితి వస్తుంది. మరి ఆ తెగులును తొలగించాలంటే, మంట పెట్టి మండించి మాత్రమే చేయాలి తప్ప మరొక మార్గం లేదు. ఏ రైతుకైనా, పోయిన పంట పోగా, ఇంకా కొంచమైనా మిగిలి వున్నట్లయితే, దానికి మద్దతు ధర లేని పరిస్థితి వుంది.

మనకు ప్రైవేటు ఫ్యాక్టరీలు చాలా వున్నాయి. ఒక్కొక్క ఫ్యాక్టరీ ఒక్కొక్క రకంగా వచ్చే పరిస్థితి వుంది. పంచదార నుంచి ఇన్‌కమ్ వస్తుంది, మొలాసిస్ నుంచి ఇన్‌కమ్ వస్తుంది, చెరకు పిప్పి నుంచి ఇన్‌కమ్ వస్తుంది. ఫ్యాక్టరీల పరిస్థితులు గతంలో కంటే బాగా మెరుగు పడ్డాయి. అటువంటి పరిస్థితులలో కనీసం రూ.2500 టన్ను చెరుకుకు చెల్లిస్తే తప్ప రైతుకు గిట్టుబాటయ్యే పరిస్థితి వుండదు. రైతు పెట్టిన పెట్టుబడైనా కనీసం వచ్చేలాగ ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ చైర్మన్ : మీరు త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు : కన్‌క్లూడ్ చేస్తున్నాను సర్. నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది, షుగర్ డవలప్‌మెంట్ ఫండ్ అనేది వుంది. ఒక బస్తా పంచదారకు రూ.100 సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని కలెక్ట్ చేస్తారు. అందులో రూ.27 లను కేన్ డవలప్‌మెంట్ ఫండ్‌కు జమ చేస్తారు. అది కేంద్ర ప్రభుత్వం దగ్గర వుంటుంది. ఆ ఫండ్‌నుంచి నిధులను ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు చక్కగా వాడుకుంటున్నాయి. కాని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కనీసం ప్రపోజల్స్ కూడా వెళ్లడం లేదు. అందువల్ల కేన్ డవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులను రాబట్టుకోవడానికి మన రాష్ట్ర ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవాలని, ఆ విధంగా చేసినట్లయితే మనకు కొంత డబ్బయినా వచ్చే పరిస్థితి వుంటుంది. ఆ అమౌంట్‌తో మనం పేమెంట్స్ చేసుకోవచ్చు, షుగర్ ఫాక్టరీలను డవలప్ చేసుకోవచ్చు.

కాబట్టి ప్రభుత్వం ఆ విషయంలో వైఫల్యం చెందకుండా దాని మీద దృష్టి పెట్టి ఆ ఫండ్‌నుంచి నిధులను రాబట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మనకు స్టేట్ అడ్వైజరీ బోర్డ్ అనేది గత 5, 6 సంవత్సరాల నుంచీ ఫార్మ్ కాలేదు. కోర్టులో పెండింగ్ వుందనే ఉద్దేశ్యంతో దానిని వదిలిపెట్టేసారు. అందువల్ల మన రాష్ట్ర ప్రభుత్వం టన్నుకు రూ.300 చొప్పున సపోర్టింగ్ ప్రైస్ అనౌన్స్ చేస్తే తప్ప ఫ్యాక్టరీలకు న్యాయం జరిగే పరిస్థితి వుండదు. రూ.2500 అనౌన్స్ చేస్తే, అందులో రూ.300 రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా ముందుకు రావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రత్తి 6 లక్షల ఎకరాలలో పండింది. అందులో 70 శాతం పూర్తిగా పోయే పరిస్థితి రావడం జరిగింది. క్రిందటి సంవత్సరం రూ.5000 లకు కొన్నారు. ఈ సంవత్సరం రూ.2000 లకు, అంటే అండర్ ప్రైస్‌కు రావడం జరిగింది. ఎకరానికి వచ్చిన ఉత్పత్తి చూస్తే, భారీ వర్షాల వల్ల 10 నుంచి 15 క్వింటాళ్లు రావలసి వుండగా, 5 క్వింటాళ్లు దాటి వచ్చిన పరిస్థితి ఏ మాత్రమూ లేదు. వర్షాలకు నల్లబడిపోయే పరిస్థితి వస్తోంది. అది పనికొస్తుందా లేక పనికి రాదా అనేది తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో దాని ధర రూ.8000 లకు పైబడి వుంది. ఇక్కడ మనం కొనలేము. అప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయడానికి వీలుగా ఎగుమతి అనుమతులు ఎందుకు ఇవ్వరు, ఆంక్షలు ఎందుకు పెట్టారని అడుగుతున్నాను.

ఉ.11.00

ఆ ఆంక్షలు తొలగించి పత్తిని ఇతర దేశాలకు అమ్ముకోవడానికి అనుమతి ఇస్తే రైతు కొంతవరకు బాగుపడతాడు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గతంలో 36 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇప్పుడు 6 సెంటర్సు మాత్రమే తెరిచారు. మిగిలిన 30 కేంద్రాలను తెరవాలని కోరుతున్నాను. ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేదు. పసుపుకు మాత్రమే గిట్టుబాటు ధర ఉంది. పసుపుకు ప్రభుత్వం తరపున మద్దతు ధర కల్పించాలి. పసుపు క్వింటాల్‌కు రూ.16 వేలు ఉంది. ప్రపంచ ఉత్పత్తులలో 90 శాతం భారతదేశంలోనే పండుతుంది. అందులో 40 శాతం పంట మన ఆంధ్రప్రదేశ్‌లో పండుతుంది. మొన్ననే రైతులు ధర్నాలు చేశారు. పసుపుకు రూ.15 వేలు అయినా మద్దతు ధర నిర్ణయం చేయండి. రాష్ట్ర ప్రభుత్వం తన ఇన్‌ఫ్లుయెన్సును ఉపయోగించి పసుపుకు మద్దతు ధర అనౌన్స్ చేయడంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

పామాయిల్ విషయానికి వస్తే, మన దగ్గరఆయిల్ పామ్ సాగు జరుగుతోంది. ఇతర దేశాల నుండి వచ్చే పామాయిల్‌కు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం వల్ల ఇక్కడున్న రైతులకు క్రెడిబిలిటీ పోయే పరిస్థితి వచ్చింది. శరద్ పవార్‌గారు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం ప్రవేశపెడతామని అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. టన్నుకు రూ.5వేలు చెల్లించాలని కోరుతున్నాను. శెనగ, వేరుశెనగ, సుబాబుల్, మినుము, పప్పుధాన్యాలు, మొక్కజొన్న, మిర్చి, పండ్లు, పూలతోటలు మొదలైనవన్నీ నష్టపోయే పరిస్థితులున్నాయి. పంట నష్టానికి రెమ్యునరేషన్ ఇవ్వాలి. ఇన్స్యూరెన్స్ లేదు. ఇన్స్యూరెన్సు 30 శాతం మందికి మాత్రమే కవర్ అవుతోంది. బ్యాంకులో లోన్ తీసుకునే వారికి మాత్రమే ఇన్స్యూరెన్సు కవర్ అవుతుంది. మిగిలిన వారు బయట లోన్ తీసుకుంటున్నారు. వారికి ఇన్స్యూరెన్స్ అప్లై కాదు. వారిని

మోటివేట్ చేసి ప్రభుత్వం కట్టించలేకపోయింది. మిగిలిన వారికి నష్టపరిహారం చెల్లించమని కోరుతున్నాను. ఇన్స్యూరెన్సు కూడా పూర్తి స్థాయిలో వచ్చే స్థితిలో లేదు. దానికి చాలా నిబంధనలున్నాయి. ఇన్స్యూరెన్సు ఉన్నా, లేకున్నా నష్టపరిహారం అందరి రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. వడ్డీ మాఫీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పావలావడ్డీని అమలుపరుస్తామని అంటున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రూ.15వేల నుండి రూ.25 వేల వరకు ప్రతి సంవత్సరం పావలా వడ్డీకి పంట రుణాలు ఇస్తున్నామని చెబుతున్నారు. అంటే రూ.75వేల కోట్లు పంట రుణాలు ఇచ్చినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దాని ప్రకారం చూస్తే రూ.2280 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీ తాలూకూ సబ్సిడీ క్రింద ఇవ్వాలి కాని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది రూ.60 కోట్లు , చెల్లించింది రూ.30 కోట్లు మాత్రమే. పంచ పాండవులులాగా .......

మిస్టర్ ఛైర్మన్ః మంచం కోళ్లులాగా ముగ్గురున్నారని, ఇద్దరిని చూపించి ఒక్కరు అయ్యారు.

శ్రీ దాడి వీరభద్ర రావుః ఛైర్మన్‌గారు చక్కగా చెప్పారు. పావలా వడ్డీ ఇస్తున్నామని చెప్పడం తప్ప ఇవ్వలేదు. పావలా వడ్డీ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి. పొలం ఒకరిది, కౌలుదారు వేరే ఉంటారు. 70 శాతం మంది కౌలుదారులు ఉన్నారు. వారు చాలా నష్టపోతున్నారు. కౌలుదారుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. దాని వల్ల ఇబ్బందులున్నాయి. దానిని ఎలా సాల్వ్ చేయాలో రాష్ట్రప్రభుత్వం చూసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా విత్తనాలు ఇచ్చేటప్పుడు సబ్సిడీలు అనకుండా పూర్తి స్థాయిలో ఉచితంగా విత్తనాలు ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ప్రతి పంటకు ఎకరాకు రూ.10వేలు చెల్లించాలి. నష్టపరిహారం పాడిపశువులకు సంబంధించి ఒక పశువుకు , గొర్రెలకు సంబంధించి రెండు, మూడు గొర్రెలకు, మేకలకు సంబంధించి రెండు, మూడు మేకలకు మాత్రమే పరిహారం ఇస్తామని అంటున్నారు. అలా కాకుండా పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలి.

చేతివృత్తుల వారికి, చేనేత వారికి, మత్స్యకారులకు అందరికీ సహాయం అందించాలి. కేవలం ప్రకటనలకు పరిమితం కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. ఈ నెలలోనే వారిని ఆదుకొని, మీ ఇంటికి నష్టపరిహారం పంపిస్తామని, వారు తిరిగి కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామనే హామీ ఈ రాష్ట్రప్రభుత్వం ఇవ్వడం లేదు. ఇప్పటికైనా ఆ విధమైన పరిస్థితి కల్పించకపోతే మిమ్ములను నమ్మే పరిస్థితి లేదు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి చిత్తశుద్ధితో రాష్ట్రప్రభుత్వం ప్రకటనలతో పరిమితం కాకుండా ప్రాక్టికల్‌గా ఈ నష్టాన్ని పూరించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) ః అధ్యక్షా, 2010 ఆర్థిక సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలతో మొదలైంది. కొన్ని జిల్లాల్లో సుడిగాలితో మొదలై, లైలా తుఫానుతో ఆరంభమై డిసెంబర్ నెల వచ్చినా ఇప్పటి వరకు ఈ తుఫానులు పోలేదు. రైతులు, చేతి వృత్తుల వారు, చేనేత పని వారు అందరూ అతలాకుతలం అయి అస్తవ్యస్తంగా పడి ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. డిసెంబర్ నెలలో సంభవించిన తుఫాను వల్ల 9 లక్షల

ఎకరాలలో పంట నష్టం జరిగిందని అంచనాలున్నాయి. కాని 12 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందన్న పరిస్థితి కనిపిస్తోంది. గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు పూర్తిగా నష్టపోయాయి. పంట చేతికి వచ్చినది కూడా రైతు ఇంటికి చేర్చుకోలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందించి సంవత్సర కాలం అయినా మనకు రావలసిన సహాయం అందలేదు. సరైన టైమ్‌లో రైతుకు ఇవ్వవలసిన సహాయాన్ని అందించలేకపోతున్నాము. దాడి వీరభద్రరావు గారు చెప్పిన విధంగా కేంద్రప్రభుత్వానికి అంచనాలు పొరపాటుగా పంపుతున్నామా లేక కేంద్ర ప్రభుత్వం వాళ్లే మనపై చిన్న చూపు చూసి ఎంతో కొంత మనపై విదిలిస్తున్నారా? మనం పంపించిన అంచనాలలో నాలుగు శాతం మాత్రమే సహాయం అందించినట్లు కనపడుతున్నది.

11.10am

మాజీ వ్యవసాయ, రెవెన్యూ శాఖామాత్యులు ఇప్పుడు ఇతర శాఖా మంత్రులుగా సభలో ఉన్నారు. కావున అంచనాలు రూపొందించేటప్పుడు సరైన అంచనాలతో పంపించి రావలసిన మొత్తాన్ని వెంటనే రాబడితే రైతుకు సరైన సమయంలో సహాయం అందచేసినవారమవుతాము. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో 2008వ సంవత్సరంలో అకాల వర్షాలవల్ల మిర్చి నష్టపోవడం జరిగింది. హార్టీ కల్చర్ డిపార్ట్‌మెంట్‌వారు అంచనాలు వేసిన తరువాత అప్రూవ్ అయిన తరువాత రూ.15 కోట్లతో రిలీజు చేయడానికి చాలా సమయం పట్టింది. 2010వ సంవత్సరం నవంబరు నెల మొదటి వారంలో రూ.11 కోట్లు రిలీజు అయింది. మనం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా రైతుకు ఇస్తే, అంత త్వరగా వారికి సహాయం అందచేసినట్లవుతుంది. రైతును ఆదుకొన్నవారమవుతాము. రెండు, మూడు సంవత్సరాల తరువాత ఆర్థిక సహాయాన్ని అందచేసినట్లయితే రైతులు నిస్సహాయంగా ఉండే పరిస్థితి ఉంటుంది. ఇన్‌పుట్ సబ్సిడీలు మనం 2003వ సంవత్సరం నుండి పెంచుకుంటూ వచ్చాము. కొన్ని పంటలకు రూ.4,500 హెక్టారుకు, కొన్ని పంటలకు రూ.3,000లు, మరి కొన్ని పంటలకు రూ.3,750లు ఉంది. వాటిని సవరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వరి, వేరుశనగ, పత్తి, మిగతా వాటికి దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2008వ సంవత్సరంలో ఇన్‌పుట్ సబ్సిడీ రూ.4,500కి పెంచారు. మిగతా పంటలకు కూడా అదే విధంగా కొంత శాతాన్ని పెంచినట్లయితే రైతుకు కొంతవరకూ సహాయం చేసిన వారమవుతాము.

అకాల వర్షాలవల్ల దెబ్బతిన్న పైర్లకు సంబంధించి కొంతవరకూ చెప్పాము. దీని వల్ల ఇక ముందు కూడా పైర్లు దెబ్బతినే అవకాశం ఉంది. మిరప పంటను పెద్ద ఎత్తున కోల్పోయే పరిస్థితి వచ్చింది. అదే విధంగా పొగాకు పంటను కూడా కోల్పోతాము. కందిపప్పును కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. వాటన్నింటిని ఎన్యుమరేషన్ చేయవలసిన అవసరం ఉంది. ఎఫ్‌సిఐ., పరిస్థితి నిన్నటిరోజువరకూ చూసినట్లయితే వారంతా చేతులు ఎత్తివేసినట్లు కనబడుతోంది. మంచి నాణ్యత లేనిది కొనలేమనే పరిస్థితి నిన్నటిరోజున వారికి వచ్చింది. కొంత వరకు అయినా, ఎఫ్‌సిఐ., మండలాల్లో కాకుండా గ్రామాల వారిగా కొంటే కొంచెం రైతుకు సహాయం చేసినట్లు అవుతుంది.

గుంటూరు జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు 9 చోట్ల కేంద్రాలు తెరుస్తామన్నారు. మాచర్ల, పిడుగురాళ్ల, మొదలైన చోట్ల కొన్ని కేంద్రాలను ఎత్తివేయాలని ఉన్నారు. పోయినసారి ఉన్న కొనుగోలు కేంద్రాలే కాకుండా మరిన్ని కేం ద్రాల ఏర్పాటుతో రైతులకు సమయంలోనే సహాయం చేస్తే బాగుంటుంది. ఇంతకుముందు గౌరవసభ్యులు బసవపున్నయ్యగారు లైలా తుఫాను గురించి మాట్లాడారు. అయితే అక్కడ ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చింది. వినియోగించుకోవలసింది మాత్రం మిగిలింది. యుటిలైజేషన్ రిపోర్ట్ దాదాపు రూ.173 కోట్లకు ఉంది. దానిని త్వరగా పరిష్కరించవలసిందిగా తమ ద్వారా అధికారులను కోరుతున్నాను. కోత కోసిన వరి కాకుండా, పడిపోయిన వరికి పూర్తిగా నష్టపరిహారం ఇవ్వవలసిన పరిస్థితి కూడా ఉంది.

కేవలం నష్టపోయిన దానికి ఇన్‌పుట్ సబ్సిడీ అంటున్నాము. గుంటూరు జిల్లాలో పంట నష్టం రూ.1200 కోట్లుఅని అంచనా వేస్తున్నాము. కొన్ని జిల్లాల్లో చూస్తే మొత్తం కొన్ని వేల కోట్లకు అంచనాలు దాటి తీసే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో రైతును పెద్ద ఎత్తున ఆదుకోకుంటే రైతు నష్టపోయే పరిస్థితే కాకుండా ఇక ముందు పరిస్థితిలో పైర్లు వేసే పరిస్థితి లేకుండా ఉంటుంది. లోన్స్ రీషెడ్యూల్ విషయం గురించి చూసినట్లయితే వడ్డీని మాఫీ చేయడానికి చర్యలు తీసుకోవాలి. వారు తీసుకొన్న రుణాలకు వడ్డీ మాఫీ చేయాలి. గత సంవత్సరం, ఈ సంవత్సర వడ్డీ మాఫీ కావాలి. వచ్చే సంవత్సరం ఇతోధికంగా అందరికి విత్తనాలు సబ్సిడీ మీద కాకుండా ఉచితంగా సరఫరా చేస్తేనే రైతును ఆదుకొన్నవారమవుతాము.

ఎన్యుమరేషన్ జరిగేటప్పుడు వ్యవసాయ అధికారులు మొక్కుబడిగా ఒకటి, రెండు సార్లు గ్రామాల్లో చూడడమేకాకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను చూడవలసిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో గురజాల, దాచేపల్లి మండలాల్లో పొందుకులలో శ్రీనివాసపురంలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఆదర్శ రైతుకు పంట పూర్తిగా పోతే 20 శాతం పంట నష్టం పోయారనిచెప్పి ఆ అధికారులు వ్రాసి వెళ్లారు. అందుకుగాను అతను పురుగుమందు తాగడం జరిగింది. కావున వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు, ముఖ్యంగా మండల స్థాయిలోని అధికారులు ప్రతీ గ్రామానికి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పంట నష్టం అంచనా వేయకపోతే సరైన న్యాయం చేసిన వారం కాము. వేరే విషయాల్లోకి వెళ్లినట్లయితే, పశు నష్టం, గృ హాలు కోల్పోయిన వారికి వెంటనే అంచనాలు వేసి ఎంత త్వరగా అయితే అంత త్వరగా నష్ట పరిహారాన్ని ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

పంట నష్టానికి ఇప్పుడున్న ఇన్‌పుట్ సబ్సిడీ చాలదు. 30 శాతం రైతులు ఇన్సూరెన్స్ చేసారు. ప్రభుత్వం ముందుకువచ్చి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మొత్తం జిల్లాలో, మండల వారీగా ఇన్సూరెన్స్ చేసి రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతూ నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః భానుప్రసాద్‌గారూ మాట్లాడండి..

SRI PUVVADA NAGESHWARA RAO: Are you beginning any new tradition, having discussion across? గతంలో జరిగిన మాదిరిగానే చేయండి. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. There is the parliamentary procedure which you are deviating. కొత్త ప్రొసీజర్ అడాప్ట్ చేసేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. మేము అందరం ఒక అంగీకారానికి వచ్చాము. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌కి అవకాశం ఇవ్వకుండా అధికార పార్టీ సభ్యులకే అవకాశం ఇస్తే వారే డైరెక్ట్‌గా అంతా మంచిగా మాట్లాడుకోవచ్చు.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఇనీషియేట్ చేసారు. సభ్యులందరికి సమానమైన హక్కులు ఉంటాయి. డిబేట్‌లో అధికార పక్షమూ, ప్రతిపక్షమూ అని ఉంటుందా? అందరం ప్రజాప్రతినిధులమే. సమాన హక్కులు ఉంటాయి. అందరికీ ఒకే విధంగా అభిప్రాయాలు ఉంటాయి. వారికన్నా ఎక్కువగా రైతులకు సంబంధించిన శ్రద్ధ మాకే ఉంది.

SRI PUVVADA NAGESHWARA RAO: I want a ruling that is the long procedure. ఈ ప్రొసీడ్జర్ చాలా కాలం నుండి కొనసాగుతోంది. నేను ఈ సభలో నాలుగైదు సార్లు సభ్యుడిగా ఉన్నాను. ప్రొసీడ్జర్ ఉంది.

శ్రీ దాడి వీరభద్ర రావుః డిబేట్స్‌లో ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తరువాత మిగిలిన సభ్యులు మాట్లాడతారు. సాంప్రదాయాన్ని డీవియేట్ చేయవద్దు.

MR. CHAIRMAN: I got your point and I will correct it.

ఉ.11.20

శ్రీ టి. భాను ప్రసాదరావు (కరీంనగర్) ః అధ్యక్షా, ఈ వికృత నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ నిరంతరాయంగా ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నారు. ఈ సంవత్సర కాలంలో, ఒక వైపు లైలా తుఫాను వల్ల, మరోవైపు నైరుతి ఋతుపవనాలు, ఈశాన్య ఋతుపవనాల వల్ల సంభవించిన భారీ వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోయారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా, నైరుతి ఋతుపవనాల వల్ల దాదాపు 880 ఎం.ఎం. వర్షపాతం నమోదైంది. తద్వారా దాదాపు 17 జిల్లాలో 10 లక్షల హెక్టార్లలో భారీ ఎత్తున పంట నష్టం జరిగినట్లుగా అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా, నైరుతి ఋతుపవనాల సందర్భంలో తెలంగాణలోని చాలా గ్రామాలలో వరి పండించిన రైతులు ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. గతంలో ప్రత్తి పండించిన రైతులు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు చూశాము. మరొకసారి ఆ విధంగా జరగబోతుందనే సంకేతాలు ఈరోజు కనపడుతున్నాయి. అధిక వర్షం వల్ల ప్రత్తి మొక్కలు పొలాల్లో మునిగి పూర్తిగా కుళ్లి పోయిన పరిస్థితులున్నాయి. నూటికి నూరు శాతం నష్టపోయిన రైతులు చాలా మంది ఉన్నారు. పంటలు నష్టపోయిన రైతులందరికి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక అంశం, బీపీటీ రకం విషయానికి వస్తే, క్వింటాలు ధాన్యానికి రూ.900ల నుండి రూ.1000ల లోపునే రైతులకు ధర వస్తోంది. నిజానికి, క్వింటాలు వరి ధాన్యానికి ప్రభుత్వం రూ.1000లు మద్దతు ధర ప్రకటించినప్పటికినీ, మార్కెట్‌లో రూ.900లకు మించి ధర పలకడం లేదనే విషయం వాస్తవం. ఒకవేళ ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం ద్వారా రానున్న రోజులలో కొంతవరకు పరిస్థితులు ఏమైనా మారతాయేమో చూడాలి. ఈరోజు బిపీటీలు పండించిన రైతుకు రూ.900లు మించి రావడం లేదనే విషయం వాస్తవం. పంట వచ్చిన సందర్భంలో రైతులకు క్వింటాలుకు రూ.900లు మాత్రమే వస్తుంది. మరల రెండు నెలలు గడిస్తే, సన్నరకాల బియ్యాన్ని మార్కెట్‌లో కిలో రూ.40ల నుండి రూ.45లకు అమ్మే పరిస్థితి వస్తుంది కాబట్టి, ఈ రెండింటిని ఏ విధంగా సమన్వయం చేయాలనే విషయంపై ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎన్ని విపత్కరమైన పరిస్థితులు వచ్చినప్పటికినీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన చర్యల మూలంగా, తీసుకున్న ముందు జాగ్రత్తల వల్ల ప్రాణ నష్టాన్ని కనిష్ట స్థాయిలో ఉంచగలిగిందనే విషయాన్ని మాత్రం ఖచ్చితం గుర్తించాలి. రైతుల యొక్క విశ్వాసం వల్ల మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం మరల అధికారంలోకి వచ్చిన విషయాన్ని మనందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. రైతులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా, మనో ధైర్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం తీసుకునే చర్యలు ఉండాలని కోరుతున్నాను. రాష్ట్ర రైతాంగానికి ఆత్మ విశ్వాసాన్ని, మనో ధైర్యాన్ని పెంపొందించే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేయాలనీ, అధికారులు కూడా పూర్తి స్థాయిలో పని చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

MR. CHARIMAN: Now, the House is adjourned for 15 minutes for tea break.

(The House then adjourned at 11.25 A.M. for tea break)

10.101210

**( After the tea break, the House re-assembled at 12.00 noon with the Hon'ble Chairman in the Chair)**

MR. CHAIRMAN : Now Petitions. Mr. Seetaramulu

<u>ప్రత్యేక ప్రస్తావన</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్య మీద నిన్నటినుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల వరదలు, వివిధ రకాల జబ్బుల ద్వారా కొన్ని గొర్రెలు, మేకలు చనిపోయాయి. దీనికి తగిన విధంగా నష్టపరిహారం ఇవ్వడం లేదు. బీమా సౌకర్యాన్ని కూడా తగిన విధంగా కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. పశు వైద్యం, సకాలంలో అందకపోవడం వల్ల పలు రోగాలు వచ్చి అవి చనిపోతున్నాయి. పశు వైద్య శాఖ తగు విధంగా స్పందించడం లేదు. ఆ మేరకు సంబంధిత శాఖ స్పందించాలని కోరుతున్నాము. ఇందుకు సంబంధించి ఫెడరేషన్ ఉంది కానీ, అందులో పావలా డబ్బులు కూడా లేవు. ఫెడరేషన్‌కు తగిన నిధులను ఇవ్వాలని కోరుతున్నాము. నల్గొండ జిల్లాలో, గుట్టలు, పోరంబోకు స్థలాలు, ఫారెస్ట్ ల్యాండ్‌కు సంబంధించి సుమారు రెండు వేల

ఎకరాల భూమిని 'దిల్' సంస్థకు అప్పగించారు.ఇందువల్ల మేకలు, గొర్రెలను, పశువులను మేపుకోవడానికి వీలు లేకుండా పోతోంది. అందుకు సంబంధించిన జి.వోను రద్దు చేసి, ఆ భూములకు సంబంధించి ప్రజలకు ఉపయోగకరంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : ప్రకాశం జిల్లాలోని గిరిజనులు ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ కి అప్లై చేస్తే అధికారులకు ఇన్ఫర్మేషన్ అందినా కూడా రిజిస్ట్రేషన్ చెయ్యకుండా ఇబ్బంది పెడుతున్నారు. దయచేసి దీనిపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

<u>లఘు చర్చ కొనసాగింపు</u>

MR. CHAIRMAN : Now short discussion to continue.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో పంట చేతికి వచ్చిన తరుణంలో, కొద్ది రోజులలో పెట్టిన పెట్టుబడులు చేతికి వచ్చే సమయంలో, ఎవరూ ఊహించనటువంటి సందర్భంలో అకాల వర్షం వచ్చి కొన్ని లక్షల ఎకరాలలో చేతికి వచ్చిన పంట ముంపుకు గురైనది. ఈ సమయంలో ఇటువంటి వర్షాలు వస్తాయని ఎవరూ ఊహించలేదు. దీని మీద మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జన జీవన పరిస్థితులు మార్పుకు రాబోతున్నాయి. ప్రాధాన్యతా కార్యక్రమంలో చర్చించవలసిన అవసరం ఉన్నదని నిన్న 'బిఏసి' లో మాట్లాడినప్పుడు ఈ అంశంపై చర్చించాలని అసాధారణంగా నిర్ణయం తీసుకున్నారు. నిన్ననే ముఖ్యమంత్రిగారు కూడా ఏరియల్ సర్వేకు వెళ్లారు. చర్చకూడా వెంటనే పెట్టారు. అయితే, ప్రభుత్వం ఎంత unreadyగా ఉందంటే టేబుల్ మీద ఉన్న సమాచారంలో లైలా తుఫాను నుండి మొదలు పెట్టారు. లైలా తుఫాను వచ్చిన తరువాత మనం ఇక్కడ సమావేశమయ్యాము. దాని గురించి మనం మాట్లాడుకున్నాము. దానిగురించి నేను లోతుగా వెళ్లదల్చుకోలేదు. జల్ తుఫాను మాత్రం డిస్కషన్‌కు రాలేదు. నవంబరు నెలలో చాలా పెద్ద ఎత్తున ఈ తుఫాను వచ్చింది. 'పాడీ' అంటే కొన్ని లక్షల ఎకరాలు ఉంటుంది. పన్నెండు జిల్లాలలో పంట మునిగిపోయింది. కోసిన పనలు పొలాలలో ఉన్నాయి. ధాన్యం తడిసిపోయింది. ఇది చాలా ప్రమాదకరమైన వర్షం . ఎక్కువ మంది రైతులకు ఆందోళన కలిగిస్తున్నది. దీని వల్ల దాదాపు పన్నెండు జిల్లాలు ఎఫెక్ట్ అయ్యాయి. ఇందులో ఖమ్మం జిల్లా ఒకటి. కృష్ణా జిల్లాలో 45 వేల హెక్టారులు, ఖమ్మం జిల్లాలో 45 వేల హెక్టారులు పంట నష్టం జరిగింది. గుంటూరు, ప్రకాశం, విజయనగరం వంటి చాలా జిల్లాలలో ఈ పంట నష్టం సంభవించింది. ఒక్క పంట కాదు, అన్ని రకాల పంటలు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. వీటి గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ కృష్ణారెడ్డి గారు మాట్లాడారు. ఆఖరుకి కంది పంట కూడ బాగా పండుతోంది అనుకున్నాము, అది కూడా అనుకున్నంత రాలేదు. మొత్తానికి వచ్చే ఏడాది బంపర్ క్రాప్ వస్తుందని అనుకున్నాము, అటువంటిది ఇప్పుడు వచ్చిన కెలామిటీ వల్ల రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితి దివాళా తీసే పరిస్థితి ఏర్పడింది.

మ. 12.10

రెడ్‌గ్రాం, ప్రత్తి, పొగాకు, తమలపాకు తోటలు, అరటి తోటలు అన్ని రకాల పంటల మీద దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం అన్ని ఊళ్ళకు వెళ్ళి, సర్వే చేసే పరిస్థితులకు ఇంకా టైం పడుతుంది. పెద్ద ఎత్తున నష్టం జరిగింది. దీనిని తట్టుకోవడానికి ప్రభుత్వానికి ఆత్మస్థైర్యం కావాలి. అనుకోకుండా ఒక సంధి దశలో ప్రభుత్వానికి అనుకోని ఇబ్బందులు వచ్చాయి. ప్రభుత్వానికి గత సంవత్సర కాలం నుంచీ కూడా స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అకాల మరణం సంభవించిన తరువాత మన రాష్ట్రానికి మరింతగా ఇబ్బందులు వచ్చాయి. ఇప్పుడు కూడా ఇటువంటి ఇబ్బందుల్లోనే ప్రభుత్వంలో కూడా మార్పులు వచ్చాయి. 15 రోజుల క్రితం ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఇంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రిగారికి ఆరోగ్యం సహకరించడం లేదని, బరువు, భారాలు వస్తున్నాయని, పెద్దలు రోశయ్యగారు తనకు ఇచ్చిన బాధ్యతలను నిర్వహించలేనని, యువకుడు, బాధ్యతాయుతంగా నిర్వహించగలరని ప్రస్తుతం ముఖ్యమంత్రికి అవకాశం ఇస్తూ, రాజీనామా చేయడం వలన మరికొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. వీటివలన కొంతమంది మనస్తాపం కూడా చెందారు. క్రొత్త మంత్రులు కనీసం ఊర్లకు కూడా వెళ్ళలేదు. ఈలోపల మనం సమావేశాలను ప్రారంభించాము. ఇప్పుడు ఏ పరిస్థితులలో ప్రభుత్వం దీనిని ఎదుర్కొంటుంది? తుఫానుల వలన రైతాంగం చాలావరకు నష్టపోయింది. ఆర్థికంగా వారికి ధైర్యం ఇవ్వడానికి ప్రయత్నం చెయ్యాలి. మొట్టమొదటగా ముఖ్యమంత్రి గారు టీం లీడర్‌గా ఒక మాట చెపుతూ వచ్చారు. నేను ఎందుకు చీఫ్ మినిస్టర్ అయ్యానో నాకు తెలియదు అని కిరణ్ కుమార్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. రెండు రోజుల పాటు దీనికి సంబంధించి కరెక్షన్ వస్తుందేమోనని చూశాను. కానీ, అందులోనే రన్నింగ్ మాటర్‌లో బహుశా కాంగ్రెస్ హై కమాండ్ 2014 ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని 41 స్థానాలు గెలవడానికి కావలసినటువంటి ఏర్పాట్లకోసం దీనిని మార్చినట్లు కన్పిస్తోంది. ఎందుకు అయ్యారో, వారికి తెలియదు, వారు ఇప్పుడు ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా హోదాలో ఉన్నారు. వారికి గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది. వారిని అగౌరవ పరచే వాళ్ళం కాదు. ఒక ప్రభుత్వాన్ని నడిపేటటువంటి వాళ్ళకు ఇటువంటి కలామిటీస్ అన్నీ....

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (అసెంబ్లీ) అధ్యక్షా, ఆయన ముఖ్యమంత్రి ఎందుకు అయ్యారో తెలియదు అంటే, అధిష్టానం ఏ బేసిస్‌మీద చేసిందో నాకు తెలియదు కానీ, నా బాధ్యత ఇది అని చెప్పడం దాని అర్థం అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఎస్. అదే అర్థం. నేను కూడా ఒప్పుకుంటున్నాను. Even then I am accepting their amendments. దీని గురించి ప్రభుత్వాన్ని నడపవలసినటువంటి వారు ఏది వచ్చినా, విశ్వాసంతోనే నడపాలి, ఇందుకు వేరే మార్గం లేదు. అందరిలోనూ మంచి మార్పు రావాలి. ప్రస్తుతం ఈ రాష్ట్రానికి వచ్చిన విపత్తునుండి బయటపడడానికి ఆలోచన చెయ్యాలి. వారి చేతుల్లో ఈ సమస్య ఉంది. మనమందరం కూడా సహకరించి, చేతనైతే మంచి చెప్పి, సహకరిస్తే బాగుంటుంది.

MR. CHAIRMAN : Let us hope that you may eminently serve the people of the State.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : వాళ్లు అంతా బాగున్నారంటే, మేమంతా సంతోషంగా ఉంటాము. వాళ్లు బాగా పనిచేశారంటే ఈ ప్రభుత్వానికి క్రెడిట్ వస్తుంది. దాని ఎఫెక్టు కూడా కన్పిస్తుంది. నేను కూడా ఎక్కువ లోతుగా వెళ్ళడం లేదు. రాబోయే ఎన్నికలు ప్రధానమైనవి. ఆ ఎన్నికలలో గెలవడం, ఇంకా మంచి పేరు సంపాదించాలి, ప్రజలలో ఇంకా విశ్వాసాన్ని పెంపొందించాలి. ఆ మంచిపేరు సంపాదించడానికి కూడా ఇంకా బాగా పనిచెయ్యాలి. ప్రస్తుతం లైలా తుఫాను మీరు ఏదో ఎఫర్ట్ పెట్టినా కూడా డబ్బులు రాలేదు. జల్ తుఫాన్‌విషయమై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే, the Memorandum on heavy rains and floods such as “Jal Cyclone” etc. was submitted to the Government of India seeking financial assistance to a tune of Rs. 1585.53 crores from NDRF (National Disaster Response Fund). మన రాష్ట్రానికి సంబంధించి ఎంత ఇస్తారు, ఏమిటి అనేది ఇంతవరకూ మనకు ఎటువంటి రిపోర్టులు లేవు, వచ్చేటటువంటి పరిస్థితి కూడా లేదు. ఇప్పుడు క్రొత్త బాధలలో ఉన్నాము. ఇంతకు ముందే మిత్రులు చెప్పినట్లుగా ఈ సైక్లోన్ వలన సుమారుగా రూ.20 వేల కోట్లు, రూ.30 వేల కోట్లు నష్టం రైతాంగానికి వచ్చింది. దానివలన వచ్చే నిధులు కూడా పోయాయి. దానివలన పరిపాలనలో కూడా వచ్చే ఆదాయానికి బదులు ముందుగానే ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టే పరిస్థితులు ఉన్నాయి. అందువలన ప్రభుత్వం దగ్గర కూడా డబ్బులు ఉండాలి కదా! ప్రస్తుతం మనం డిశంబర్‌లో ఉన్నాము. మరొక మూడు నెలలు గడిస్తే, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు ఉంటాయి, అందులో కూడా ఎంత వస్తే, అంత ఖర్చు పెట్టే పరిస్థితి ఉండాలని అన్నారు. The State Government has in-principle sanctioned a sum of Rs. 1,001 crore towards relief and rehabilitation measures during various natural calamities in the year 2010-11 against the budgetary provision of Rs. 432.62 crores. ఇందులో రూ. 432కోట్ల బడ్జెట్ ప్రొవిజన్ ఉంటే, గవర్నమెంట్ శాంక్షన్ చేసింది సుమారుగా రూ. 1,001.70 కోట్లు. ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శాంక్షన్ చేసింది రూ.81.04 కోట్లు. అన్ని కోట్ల రూపాయలు ఇన్‌ప్రిన్సిపుల్ ఉంటే మనం శాంక్షన్ చేసింది, ఖర్చు పెట్టింది, సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది కూడా చెప్పారు. ఇప్పుడు మళ్ళీ మనం ఖర్చు పెట్టేది, మరొక రూ.20 వేలు, 30 వేల కోట్ల రూపాయలు చెప్పారు. దీనికి అందరం చాలా మాటలు మాట్లాడుతున్నాము. నష్టపోయిన వారికి కనీసం రూ.5వేల రూపాయలు అన్నా ఇమ్మంటున్నాము. అపోజిషన్ లీడర్‌గారు రూ.10వేలు ఇమ్మన్నారు. ఇచ్చినా, నష్టపోయిన దానికి కాంపెన్‌సేటరీ కాదు. ఇది ఎన్ని లక్షల ఎకరాలకు ఇవ్వాలి? నాకు తెలిసినంతవరకూ ప్యాడీకే సుమారు రూ.15 లక్షల ఎకరాల వరకూ ఇవ్వవలసి ఉంటుంది, ఇంకా ఎక్కువ ఉండచ్చు. ఇంకా ఇతర పంటలు అన్నీ కలిపి సుమారుగా 10.87 లక్షల హెక్టార్లు అని చెప్పారు. అంటే, సుమారుగా 25 లక్షల ఎకరాలకు సంబంధించి ఏదైనా, నష్టపోయిన పంటలకు ఎకరానికి రెండు వేల రూపాయలైనా, ఎంతయింది, నాకు తెలిసినంతవరకూ సుమారుగా 50 వేల కోట్ల వరకూ నష్ట పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. ఇందులో నష్టపరిహారం అడగడం తేలికే కదా. ఎవరికి వాళ్ళం ప్రజల తరఫున చాలా గట్టిగా అడిగాము, ఐదు వేలు కాదంటే, పది వేలు ఇమ్మంటాము. ఇచ్చేవారు, పుచ్చుకునే వారు ఎవరూ లేరు. కానీ ఆశ మాత్రం ఉంది. కానీ, ఏదీ పెద్దగా రావడం లేదు. వచ్చేపోయే తుఫానుల వల్ల కానీ, మరే రకంగా అయినా పెద్ద ఎత్తున లాభం జరిగినటువంటిది నాకు ఒక సంఘటన మాత్రమే తెలుసు. అనంతపురం జిల్లాలో జరిగినటువంటి క్రాప్ ఇన్సూరెన్స్‌లో ఒక్క జిల్లాకే సుమారుగా రూ.676 కోట్లు ఇన్సూరెన్స్

వచ్చింది. ఇంతకు ముందు రాజశేఖర్ రెడ్డి గారు అందరికీ చెబుతూ వచ్చారు. చాలా మందికి అర్థం కాలేదు. ఆఖరి నిముషంలో అర్థమైన వాళ్లు చాలామంది ఇన్సూరెన్స్ చేయించుకున్నారు, దాని వలన చాలామంది లాభపడ్డారు. కొన్ని జిల్లాల వారికి డబుల్ డిజిట్స్ కూడా రాలేదు. దాని తరువాత మరొక నష్టం కూడా జరిగింది. అదే అనంతపురం జిల్లాలో ఏదో అప్లై చేస్తే రాలేదు. మళ్ళీ ఇస్తామన్న క్రాప్ ఇన్సూరెన్స్ వాళ్లు ఇవ్వలేదు. నేను అనంతపురం వెళ్ళి వచ్చాను.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి : (అనంతపూర్) అనంతపురం జిల్లాకు సుమారు రూ.229 కోట్లు వచ్చింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఆ డబ్బులు వచ్చాయని అంటున్నారు. అది వచ్చిన తరువాత, డిస్ట్రిబ్యూట్ చేసిన తరువాత చెప్పండి. మేము క్రిందటి నెలలోనే అక్కడకు వెళ్ళి వచ్చాము.

మ . 12 .20

గతనెల తిరిగివచ్చాము. అప్పటికి పంచలేదు. బహుశా శాంక్షనయితే వస్తాయి. మళ్లీ ఈ సంవత్సరం, మళ్లీ వర్షాలు దెబ్బతీస్తే చెప్పలేము. నేను వెళ్లి చూచివచ్చాను. రెండురోజులు అనంతపూర్‌లో ఉండి 5, 6 నియోజకవర్గాలు తిరిగాను. వేరుశనగ పంట చేతికి రాలేదు. ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు బంపర్ క్రాప్ వస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం కూడా క్రాప్ ఫెయిల్యూర్ కావడం జరిగింది. ప్రస్తుతం వచ్చిన తుఫానును తట్టుకోడానికి కావలసిన చర్యలు కూడా చేపట్టవలసి ఉంది. ముఖ్యంగా నేను కోరేది, ప్రతి ఎకరాకు రూ. 2 వేలు, ఎక్కువ కోరాలని ఉన్నా కూడా బాధ్యత రీత్యా కోరడం సాధ్యం కాదు. ఎక్కువ ఇస్తే ఇచ్చినదానికి కృతజ్ఞతలు చెబుతాము .

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, ఒక హెక్టారుకు రూ. 4500 లు ఇస్తున్నాము. అంటే ఎకరానికి రూ. 1800 లు ఇన్‌పుట్ సబ్సిడీగా నష్టపోయినచోట ఇవ్వాలని నిర్ణయంతో రెమ్యునరేటివ్‌గా చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఇన్ని లక్షల ఎకరాలను నష్ట పరిహారం వస్తుంది అని నేను అనుకోవడంలేదు. వచ్చినరోజు థ్యాంక్స్ చెబుతాను. మిమ్ములను పొగడడానికి ఇబ్బంది లేదు. తుఫానులు వచ్చినపుడు వాగులు పొంగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, ఖమ్మంలో పాలేరు పొంగి పొర్లుతున్నాయి. పాలేరు ఆవిధంగా పొంగడం నేను ఎప్పుడూ చూడలేదు. అక్కడ లారీలు బస్సులు ఆపుచేయవచ్చు. పోలీసు ప్రొటెక్షన్ పెట్టి కాజ్‌వేస్‌లో ఆపవచ్చు. వరదలు వస్తే కన్నా లక్ష్మీ నారాయణ గారి గుంటూరు జిల్లాలో 19 మంది చనిపోయారు. 9 మంది యాక్సిడెంట్‌లో చనిపోయారు. ఇవి ఆపడానికి అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు పోకుండా ఆపుచేయవచ్చు. గవర్నమెంట్‌కు ఐడియా ఉంటే, నిజంగా వారు యాక్ట్ చేయదలచుకుంటే, ఎంతో యాక్టివ్‌గా చేయవచు. ఈ తుఫాను సందర్భంగా గవర్నమెంట్ చాలాచోట్ల పనిచేయలేదనే అభిప్రాయంతో ఉన్నారు. ప్రాథమిక అంచనాల మేరకు నాకు తెలిసినంతవరకు కామెంట్ చేస్తున్నాను. దీనిపై కొంత లోతుగా

చర్చచేసి, ఎంత వీలుంటే అంత, లేకపోతే యునైటెడ్‌గా ఢిల్లీవెళ్లి – మనకు కొంత లిమిటేషన్ ఉంటుంది, సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వదలచుకుంటే రిజర్వ్‌బ్యాంక్ వారిచేతుల్లోనే ఉంది. లోడ్ భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఇంకా ఈ తుఫాను నష్టం నుండి బయటపడడానికి స్పెషల్ గ్రాంట్ తెప్పించుకుని నష్టపరిహారం పెద్దఎత్తున ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

రంగుమారిన ధాన్యం కొనడం, రీ షెడ్యూల్ అంటున్నారు . ఇది అంతకంటే తేలిక . As far as my knowledge is concerned, it is very difficult for the farmers to pay the re-scheduled loans to the banks. రైతుకు రిలీఫ్ కావాలి . అందుకోసం వీలున్నంతవరకు వడ్డీ రాయితీ సంపాదించి, కోపరేటివ్ బ్యాంకులకు కూడా పూర్తి వడ్డీ రాయితీ మాత్రమే కాకుండా వీలున్నంతవరకు weive off చేయడానికి కావలసిన ఆలోచనలు చేయాలి తప్ప రైతుపై భారం పడకుండా చూడాలని కోరుతున్నాను. అన్ని ఇన్‌పుట్స్ ఉచితంగా ఇచ్చినపుడు రైతుకు కొంత వెసులుబాటు కలుగుతుంది. మీకు మంచిపేరు వస్తుంది. గుడ్ గవర్నెన్స్ ద్వారా పేరు ప్రతిష్టలు, భవిష్యత్తులో మంచి బలం కావాలని కోరుకుంటున్నారు. ఆ బలం వస్తుంది. లేకపోతే ఇన్‌యాక్షన్ అంటున్నారు. అనేక వర్గాల ప్రజల దగ్గరకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్న బ్యాక్‌గ్రౌండ్ నుండి ఇప్పుడున్న పరిస్థితులలో ప్రజలకు చాలా దూరంగా ఉన్నారు. వారికి దగ్గర కావడానికి ప్రయత్నం చేస్తే ఉపశమనం జరుగుతుంది. వాళ్లకు మేలు జరుగుతుంది కాబట్టి ఈ కోర్కెలు మీద్వారా కోరుతున్నాను.

## ప్రకటన

## సభానాయకుడిగా శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి నియామకం గురించి

MR. CHAIRMAN: I have an announcement to make to this House.

"I am to announce to the House that the Hon'ble Chief Minister has nominated Sri Y.S. Vivekananda Reddy, Minister for Agriculture as the Leader of House in the Legislative Council".

This House wishes you all the best. The House will cooperate with you and you have to cooperate with the House in smooth conduct of the business of the House.

## లఘుచర్చ కొనసాగింపు

డా.ఎం.వి. రావు (నామినేటెడ్) : అధ్యక్షా, నేను క్లుప్తంగా చెబుతాను. ముందుగా మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. తోటి సభ్యులు చాలా ముఖ్య విషయాలు మాట్లాడారు. ఒక సైంటిస్ట్‌గా నేను అనుకునేది ఏమిటంటే, నిన్న సెంటిస్టులనందరిని పిలిచి ఎటువంటి టెక్నాలజీ ఇవ్వగలుగుతామనేది మాట్లాడాను.. ప్రస్తుత అంచనాల ప్రకారం 20 లక్షల నుండి 30 లక్షల ఎకరాలలోని వరి, పత్తి మిగతా ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయి. కేవలం ఈరోజు వచ్చింది అనుకోవద్దు. ముందు ముందు ఎక్కువ వస్తాయి అనేది నా ఉద్దేశ్యం. గ్లోబల్ వార్మింగ్ గురించి అనేక దేశాలలో ఈరోజు చర్చలు జరుగుతున్నాయి. ఈ గ్లోబల్ వార్మింగ్ వలన అనేక మార్పులు, వచ్చే విపరీతమైన పరిస్థితుల గురించి కూడా ఆలోచిస్తున్నాము.

ఇటీవల ఢిల్లీలో పెద్ద సెమినార్ పెట్టాము. అందులో "Carrying capacity of India and Food" అనే విషయం చర్చకు వచ్చింది. ఒకప్పటి 36 కోట్ల నుండి 120 కోట్ల జనాభాకు చేరుకున్నాము. మరొక 30 సంవత్సరాలయితే, చైనాకంటే జనాభా పెరుగుతుంది. ఇంతమందికి భోజనం పెడతామా అనే ఆలోచన కూడా చేశాము. ఫుడ్ యాక్ట్ వచ్చిన తరువాత ఇండియా అదనపుభారం మోయవలసి వస్తున్నది. దానికి కావలసిన స్కీమ్, స్ట్రాటజీ తయారుచేస్తున్నాము. తిండిగింజల విషయంలో ఆంధ్రరాష్ట్రం దక్షిణదేశంలో అన్నదాతగా, పంజాబ్ తరువాత ఎక్కువ నాణ్యత కలిగిన బియ్యం, పాల ఉత్పత్తులు, మత్స్య సంపదకు సంబంధించి ప్రథమస్థానంలో ఉన్నాము. అయినప్పటికీ ఇంకా చేయగలిగింది చాలా ఉంది. కానీ ఈ పరిస్థితిలో ఫిర్యాదుల ధోరణిని అవలంబించకుండా ప్రత్యామ్నాయం గురించి ఆలోచించవలసి ఉంది. చాలా మంచి సూచనలు చేశారు. Across the Political Parties lines, we should take their advises and whatever the defects that are pointed out, they should be rectified and take necessary corrective measures. వరి కుళ్లిపోతున్నదని రైతులు మాట్లాడుతున్నారు, వాసన కూడా వస్తున్నది. గడ్డి కూడా పనికిరాకుండా పోతున్నది. ఇన్‌పుట్ ఎకరానికి రూ. 12 వేలు పైన ఖర్చుచేశామని చెబుతున్నారు.

మ.12.30

ఇన్ పుట్ కాస్ట్ కూడా కంపెన్సేట్ చేయాలంటే ఏ గవర్నమెంటూ ఇవ్వలేదు. అందువల్ల ఈ పరిస్థితులలో మనం ఏమి చేయగలం ? Number one priority is, how to dry the crops? దానిని డ్రై చేసుకోవాలి. లేనట్లయితే కుళ్లిపోతుంది, గడ్డి పనికి రాదు. ధాన్యం నల్లబడిపోతుంది, జర్మినేట్ అయిపోతుంది. ఆ పరిస్థితులలో మనం ఏమి చేయగలం అనేది ఆలోచిస్తే, మన సైంటిస్టులు చెప్పేది, వన్ పర్సంట్ సాల్ట్ సొల్యూషన్ కనుక స్ప్రే చేస్తుంటే, బ్లాక్ రింగ్ తగ్గుతుంది, జర్మినేషన్ కూడా తగ్గుతుంది. మొలక రావడం కూడా జరగదు.

మన గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్ మీద ప్రెజర్ తీసుకొచ్చి, కలర్ మారినా, ధాన్యం ధర మార్చకుండా చేయాలి. ఎందుకంటే ఇందులో రైతుల తప్పులేదు. నేచర్ వల్ల జరిగింది. దానివల్ల ధర తగ్గించడమనేది చాలా అన్యాయం . మినిమమ్ సపోర్ట్ ప్రైస్ వుంది కాని, అంత ధర ఇచ్చి మిల్లర్లు ఎవరూ కొనడంలేదు, రైతులు ఇబ్బంది పడుతున్నారని కొందరు మిత్రులు చెప్పారు. పొలంలోంచి బయటకు వెళ్లే డ్రెయినేజ్ చాలా వీక్‌గా వుంది. నీరు బయటకు వెళ్లడం లేదు. తరువాత కొన్ని లాంగ్ టెర్మ్ మెజర్స్, కొన్ని షార్ట్ టెర్మ్ మెజర్స్ తీసుకోవాలి. లేనట్లయితే కోస్టల్ ఏరియాలో ఇది రికరింగ్ ప్రాబ్లమ్ అవుతుంది. కంపెన్సేషన్ రైతులకు వీలైనంత వరకూ ఇవ్వాలి. అది చాలా ఇంపార్టెంట్. ఇప్పటికే రైతుకు వెన్నెముక విరిగిపోయింది. నేనింక వ్యవసాయం చేయను అనే పరిస్థితులలో డిస్కరేజ్ అయిపోతున్నాడు రైతు what should we do then?జరిగిందేదో జరిగిపోయింది. తరువాత ఏమి చేయాలి అనేది ఆలోచించాలి. మన క్రాపింగ్ ప్రోగ్రామ్ గురించి డిస్కస్ చేయాలి. ప్రత్యామ్నాయ పంటలు ఏమిటి వేయాలనేదాని గురించి ఆలోచించి, మనం సీడ్ తయారు చేసి వుంచుకుంటే మంచిది. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి – 4 నెలల సమయం మనకుంది కాబట్టి

ఈలోగా బాగా ఆలోచించి సాళువా పంట వేసుకునే సమయానికి ఏ పంట వేసుకుంటే బాగుంటుందనేది డిస్కస్ చేసి, దానిని బట్టి మనం ఏర్పాట్లు చేసుకోవాలి.

ఇక గోడౌన్లలో స్పేస్ గురించి దాడి వీరభద్రరావు గారు చెప్పారు. బయట రాష్ట్రాలలో పండిన పంటలను తీసుకొచ్చి మన రాష్ట్రంలో వున్న గోడౌన్లలో భద్రపరుస్తున్నారు, అందువల్ల మన రైతులు పండించిన పంటను భద్రపరుచుకోవాలంటే మనకు గోడౌన్లు దొరకడం లేదని అన్నారు. అది 100 శాతం నిజం. మన రైతు పరిస్థితి ఏమిటంటే, 'produce and perish'. ఆ పరిస్థితులలో ప్రొడ్యూస్ చేయడమంటే నష్టపోవడమనే అభిప్రాయానికి మన వారు వచ్చేసారు. వారు ఆ దుస్థితికి వచ్చేసారు కాబట్టి మనం ఆ విషయాల గురించి ఆలోచించడం చాలా ఇంపార్టెంట్.

తరువాత మనం చేతనైనంతవరకూ విలేజ్ గోడౌన్స్ గురించి, ఫాడర్ బ్యాంకుల గురించి ఆలోచించి అవసరమైన చర్యలు తీసుకోవాలి. పశువులకు ఇబ్బంది లేకుండా వుండాలి. మనం పంటలకు ఎంత ఇంపార్టెన్స్ ఇస్తున్నామో, పశువులకు, ఉద్యానవన పంటలకూ అంతే ఇంపార్టెన్స్ ఇవ్వాలని నా ఉద్దేశ్యం.

ఇవి అయిన తరువాత చీడ పురుగులు. వాటి వల్ల వ్యాధులు ఎక్కువైపోతాయి. మనం వాటికి సంబంధించి కొన్ని కంట్రోల్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం వుంది. ఈస్ట్ గోదావరిలో కొబ్బరి చెట్లు వున్నాయి. నల్లి పురుగు వల్ల కొబ్బరి చెట్లన్నీ ఎఫెక్టయి, ప్రతి కొబ్బరికాయా ఎఫెక్టయి నష్టపోతున్నారు. ఇట్లా నష్టం వచ్చే పరిస్థితి వుంది కాబట్టి కంట్రోల్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

తరువాత అంశం షెల్టర్లు. ప్రజలకు షెల్టర్లను ఇవ్వవలసిన అవసరం వుంది. నేను అనుకునే ది ఏమిటంటే, ఈ సెషన్ అయిపోయిన తరువాత, మన సమస్యలకు పరిష్కారం ఏమిటి అనేది చర్చించుకొని కొన్ని సూచనలు ఇచ్చేందుకు గాను, ఇక ముందు ఇటువంటి సమస్యలు తలెత్తకుండా వుండేందుకు కొన్ని సూచనలు చేసేందుకు గాను అక్రాస్ ది పార్టీ లైన్స్ మనం ఒక కమిటీని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశ్యం. అగ్రికల్చర్ మన చేతుల్లోంచి ఫారినర్ల చేతుల్లోకి పోతుందేమోననేది నా భయం . I was the Chairman of the National Seed Policy Committee of the Government of India. అందులో నేను వ్రాసిన ఫస్ట్ సెంటెన్స్ "Your agriculture is as strong as the Seed production. If your Seed production is weak, your Agriculture is weak. If your agriculture is weak, your food security is weak. If your food security is weak, your National security is weak. So, everything is linked-up with the seed.

రైతుకు సరియైన విత్తనం దొరుకుతుందా లేదా అనేది చూస్తే, పేటెంట్స్, ప్రాపర్టీ రైట్స్ అనేవి వచ్చిన తరువాత రైతుకు ఒక చోట నుంచి మరొక చోటకు విత్తనం ఇవ్వలేని పరిస్థితి వస్తోంది ఇంటర్నేషనల్ రూల్స్ ప్రకారం. మేము 15 గ్రామాల్లో హరిత విప్లవం తీసుకొచ్చాము. అటువంటివి ఇక జరగవు. మనకు సెకండ్ గ్రీన్ రివొల్యూషన్ రాదు. అటువంటి విషయాలు కూడా మనం డిస్కస్ చేయాలి. మనకు 6 సంవత్సరాలలో 9 భీభత్సాలు వచ్చాయి. Andhra is very prone to natural calamities. వర్షాలు కాని, తుఫాన్లు కాని, డ్రౌట్స్ కాని, ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువగా వస్తాయి. But, still it is third biggest State for food-grains in the Country. మన రైతులను మించిన రైతులు ఎవరూ లేరని నా నమ్మకం . వారిని

రక్షించవలసిన అవసరం వుంది కాబట్టి, వారి కోసం కొన్ని సూచనలు ఇచ్చి, తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా వినయపూర్వకంగా చెబుతున్నాను.

మిస్టర్ చైర్మన్ ః ప్రాపర్ మార్కెటింగ్ అండ్ టైమ్లీ ఎక్స్‌పోర్ట్ గురించి కూడా చెప్పండి.

డా. ఎం.వి. రావు ః అది కూడా గవర్నమెంట్ చూడాలి. రైస్ ఎక్స్‌పోర్ట్స్ మీద మనం రెస్ట్రిక్షన్స్ పెడుతున్నాము. పంజాబ్ ఎక్స్‌పోర్ట్ చేస్తున్నపుడు మనం ఎందుకు చేయకూడదు ?

మిస్టర్ చైర్మన్ ః సిఎం గారు ఢిల్లీ వెళ్లినపుడు యూనియన్ అగ్రికల్చర్ మినిస్టర్ గారికి అదే చెప్పారు. ఎక్స్‌పోర్ట్స్‌కు అనుకూలంగా చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది.

డా. ఎం.వి. రావు ః అట్లా చేయవలసిన అవసరం వుంది. క్రాప్ ప్యాటర్న్ కూడా మార్చాలి. "Paddy and poverty go together" అనే ఇంటర్నేషనల్ సామెత ఒకటుంది. ప్యాడీ వేసే వారికి రిస్క్ వుంటుంది. దానివల్ల పావర్టీ వుంటుంది. ప్యాడీకి ఆల్టర్‌నేట్‌గా ఇంకా ఏమైనా క్రాప్స్ వున్నాయా అనేది ఆలోచించుకుని ఒక క్రాప్ ప్యాటర్న్ మన స్టేట్‌లో మనం తయారు చేసుకోవాలి.

ఉదాహరణకు, నేను వైస్ ఛాన్సలర్‌గా ఉన్నప్పుడు, I was in-charge of all the Crops in India. ఆ అనుభవంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి కొత్త పంటలు వేయగలిగామంటే, బెంగాల్ గ్రామ్ వేయాలనే ఆలోచన తట్టింది. నంద్యాలలో స్టార్ట్ చేసాము. ఇప్పుడు బెంగాల్‌గ్రామ్ ఆంధ్రప్రదేశ్‌లో నంబర్ వన్. అంతకు ముందు మనం మొక్కజొన్న పండించేవారం కాదు. ఇప్పుడు Andhra is No.1 for Bengal Gram production. అంతకు ముందు మనం ఆయిల్‌పామ్‌ను ఒక ఎకరంలో కూడా వేసే వారం కాదు. ఇప్పుడు లక్ష ఎకరాలలో వేస్తున్నాము. అట్లాగే కొత్త పంటలు తీసుకొచ్చాము. సోయాబీన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం ఇంతకు ముందు వేసేవారం కాదు. ఇప్పుడు Adilabad has the highest yield in India in Soyabean. అట్లాగే ప్రత్యామ్నాయ పంటలు కూడా ఆలోచించుకుని, దాని ప్రకారంగ పంటలు వేసుకుంటే "Prosperity of the Farmers and prosperity of the State would be there". This is my submission.

శ్రీ బొత్స సత్యనారాయణ ః ఇప్పుడు సీడ్ అయిపోయింది కదా. నెక్స్ట్ సీజన్‌లో సీడ్ గురించి మీ సజెషన్స్ ఏమిటి ?

డా. ఎం.వి. రావు ః మీరు టైమ్ ఇస్తే సైంటిస్టులంతా కూర్చుని డిస్కస్ చేసి ప్రత్యామ్నాయ పంటలు ఎట్లాగ, సీడ్ ఎట్లా తీసుకోవాలని వారం రోజుల్లో చెప్పగలుగుతారు. ఇది ఎమర్జన్సీ, మనకు టైమ్‌లేదు. వార్ ఫుటింగ్ మీద చేసుకోవాలి. If you want, I can call the Central and State level experts and Scientists and take their views. హోల్ ఐసిఎఆర్ మన దగ్గరుంది.

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి ః సర్, వారు చెబుతున్నట్లుగా వారం రోజులు కాకుండా ఈ డిస్కషన్ పూర్తయ్యే లోపలే, రేపు ఈవెనింగ్‌లోపలే సీడ్ ప్రొక్యూర్‌మెంట్ గురించి, ప్రత్యామ్నాయ

పంట గురించి ఆలోచించి మనం సీడ్ ఇవ్వగలుగుతామా అనే విషయాల మీద మంచి సలహాలూ, సూచనలూ ఇవ్వగలిగితే మంచిది.

డా. ఎం.వి. రావు : టెక్నాలజీకి సంబంధించి , దానికి వారం రోజులు టైమ్ ఇవ్వాలి. ఔరంగాబాద్‌లో కమ్యూనిస్టు పార్టీల వారు రైతు మహాసభ అని ఒక మీటింగ్ పెట్టారు. అగ్రికల్చర్ గురించి నన్ను మాట్లాడమని అన్నారు. అందుకని నేను ఔరంగాబాదు వెళ్లాలి. I will be out of station. నేను తిరిగి వచ్చిన తరువాత, 100% I will co-operate.

మ.12.40

శ్రీ సి.హెచ్.సీతారాములు: పంట నష్టం గురించి చర్చిస్తున్నాము. సుమారు 20 లక్షల ఎకరాలలో రైతులు పంట నష్టపోయారు. అనేక మంది ఇండ్లు కోల్పోయారు. పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయి చాలా నష్టం జరిగింది. చాలా ఆవేదనలో ఉన్నాము. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడుతున్నాయి, పంటలు బాగా పండుతాయని అందరం ఆనందపడ్డాము. మన సంతోషం , ఆనందం మిగలకుండా వరుసగా నాలుగు తుఫాన్లు వచ్చి లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగి, రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఆత్మహత్యలు తప్ప మరొక మార్గం లేని బాధాకరమైన పరిస్థితిలో రైతులు ఉన్నారు. ప్రభుత్వం నోట్ ఇచ్చిన దానిలో నాలుగు తుఫాన్ల వల్ల జరిగిన నష్టం, ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగింది, ఎంతమంది చనిపోయారో, ఎన్ని ఇండ్లు కూలిపోయాయో చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం ఇప్పటి వరకు కేటాయించింది కాని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దాని గురించి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రు.1001.70 కోట్లు మంజూరు చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.81.04 కోట్లు మొత్తాన్ని విడుదల చేసిందని చెప్పారు. ఖర్చు ఎంత పెట్టిందో ఇంతవరకు లెక్కలేదు. ప్రైపరీత్యాల సందర్భంగా 6592.42 మెట్రిక్ టన్నుల బియ్యం, 1856.38 కిలో లీటర్ల కిరోసిన్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నాలుగు తుఫాన్ల వల్ల లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే ప్రభుత్వం ఈ రెండూ తప్ప ఇది చేశామని నివేదికలో ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాయడం తప్ప, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో వచ్చిన తుఫాన్ల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి, రైతులకు నష్టపరిహారం ఇంతవరకు ఏమి అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలని కోరుతున్నాను. పత్తి, ఇతర వాణిజ్య పంటలు కూడా బాగా నష్టపోయారు. ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1800లు చొప్పున ఇస్తామని రఘువీరారెడ్డిగారు ఒక ప్రకటన చేశారు. అది ఏ మూలకూ సరిపోదు. ఇప్పటికే వరి, పత్తి మొలకలు ఎత్తి కొనలేని పరిస్థితి ఉంది. ఆ సబ్సిడీ ఎలా సరిపోతుంది? ఒక ఎకరాపంటకు ఎరువులు, లేబర్ ఛార్జి, దుక్కి దున్నటం మొదలైన వాటికి వరికి రూ.10వేలు, పత్తికి రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇన్‌పుట్ సబ్సిడీ నామినల్‌గా కాకుండా పెంచాలని కోరుతున్నాను. మద్దతు ధర అందడం లేదు. బిపిటి పంటకు రూ.1030లు మద్దతు ధర అయితే మొన్నటి వరకు రూ.800లు అన్నారు. దానికి ఎక్స్‌పోర్ట్ లేదని, అందువల్ల కొనలేదని అన్నారు. వారు చాలా తక్కువకు అమ్ముకున్నారు. గత సంవత్సరం బిపిటికి మద్దతు ధర ఉందని ఆ పంట బాగా వేశారు. ఆ పంట వేయడం వల్ల చాలా మంది దివాళా తీయడం జరిగింది. పత్తి రూ.3000 నుండి రూ.3500 వరకు అమ్ముతున్నారు. ఈ వర్షాలకు తడిచి మొలకలు వచ్చి , రంగు మారడం వల్ల చాలా తక్కువ ధరకు అడుగుతున్నారు.

ఈ సరుకు పనికి రాదని, కొనలేమని చెబుతున్నారు. మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని, పత్తిని ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేయాలని, మద్దతు ధర కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వ సంస్థలు 1, 2 రోజులు కొన్నట్టు చేసి వదలి వేయడం, తరువాత వ్యాపార సంస్థలకు అప్పగిస్తే, ప్రభుత్వ అధికారులు, మార్కెట్ ఆఫీసర్లకు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటున్నారు తప్ప రైతాంగానికి అనుకూలంగా ఉండడం లేదు. నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌లో నేను పరిశీలించాను. రైతులు మొక్కజొన్న, పసుపు అమ్మడం చూస్తే మార్కెట్ ఆఫీసర్లు అందుబాటులో లేని పరిస్థితి ఉంది. రైతుల ఇష్టారాజ్యం. అన్ని ప్రాంతాలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు కాని, మార్కెటింగ్ శాఖ అధికారులు కాని, ఆదర్శ రైతులకు సంబంధించిన వారు కాని రైతుల తరపున ఉండడం లేదు. వారంతా వ్యాపారస్తుల తరపున, మధ్యదళారుల తరపున ఉంటున్నారు. వారంతా రైతుల వైపు నిలబడేలా, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

(గౌరవ ఉపాధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

బ్యాంకు వారు లోన్ ఇచ్చేటప్పుడు ఇన్స్యూరెన్సుకు సంబంధించి వరిపంటకు నూటికి రూ.6లు, పత్తి పంటకు నూటికి రూ.8లు కట్ చేసుకుని డబ్బు ఇస్తున్నారు. దీని విషయమై చాలా సందర్భాలలో చర్చ జరిగింది. అధికారులు బ్యాంకర్స్‌తో చెబుతామని అంటున్నారు. కాని వాళ్లకు చెప్పడం లేదు. ఇన్స్యూరెన్సుకు సంబంధించి రైతులను ఎడ్యుకేట్ చేసి , వారందరికీ ఇన్స్యూరెన్స్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాని ప్రభుత్వం అలా చేయడం లేదు. చైతన్యం ఉన్న వారు ఇన్స్యూరెన్సు క్లెయిమ్ చేసే పద్ధతులు అనుసరిస్తున్నారు. ఇన్స్యూరెన్స్ విషయమై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. ప్రతి ఎకరానికి అంచనా వేయాలి. అంచనా వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగితే లాభం లేదు. అన్ని జాగ్రత్తలు తీసుకుని సర్వే చేస్తే బాగుంటుంది. కౌలు రైతులు లక్షల మంది నష్టపోతున్నారు. రఘువీరారెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. చాలా సంతోషము. కాని సంవత్సరాల నుండి అంటున్నారు కాని ఇంత వరకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. గత సమావేశాలలో ఇస్తామన్నారు. మీరిచ్చిన నోట్‌లో ఒక జిఓ వచ్చింది. ఫలానా జిఓ ఇచ్చామని అన్నారు.

శ్రీ బొత్స సత్యనారాయణః డేట్ చెప్పండి.

శ్రీ సి.హెచ్.సీతారాములుః నెంబర్.1441 గా ఉన్నట్టుంది.

శ్రీ బొత్స సత్యనారాయణః నెక్స్ట్ సీజన్‌కు ఇస్తామని అర్థం. వచ్చి నెల రోజులు అవ్వలేదు.

12.50 pm

అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. లక్షల మంది కౌలుదార్లకు సంబంధించిన విషయం. కౌలుదార్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తమద్వారా కోరుతున్నాను. అదే విధంగా చనిపోయిన వ్యక్తుల గురించి గత నాలుగు మాసాల నుండి చూసినట్లయితే ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 65 మంది ఉన్నారు. చనిపోయిన వ్యక్తికి రూ.5 లక్షల వరకూ నష్టపరిహారాన్ని ఇచ్చి

ఆదుకునే అవసరం ఉంది. వారి గొర్రెలు, మేకలు చనిపోయాయి. వాటికి కూడా తగు నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతున్నాను. చేనేత మగ్గాలు కూడా చేనేత కార్మికులు కోల్పోయారు, చాలా వరకూ పాడైపోయాయి. వారికి ఇప్పుడు పని లేదు. చేనేత కార్మికులు, గొర్రెల, మేకల పశువుల కాపర్లు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకొని నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతున్నాను.

లోన్ రీషెడ్యూల్‌కి సంబంధించి చూస్తే, అప్పటివరకూ ఉన్న అప్పులకు వడ్డీని చూపిస్తూ, అసలుకు వడ్డీ కలిపి మొత్తాన్ని అసలుగా చూపిస్తున్నారు. ఇది మరీ అన్యాయం. అసలు, వడ్డీ లెక్క వేయకుండా రీషెడ్యూల్ ఇవ్వడం న్యాయమైనది. ఈ విధంగా వడ్డీ మీద వడ్డీ పెడితే నష్టంతో వారు దివాళా తీసే పరిస్థితి వచ్చింది. రీషెడ్యూల్ విషయంలో లోపాలను సరిదిద్దవలసిన అవసరం ఉంది. రైతులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయని అంటున్నారు కానీ అప్పులు ఇవ్వడం లేదు. గతంలో బ్యాంకుల రుణాలు మాఫీ అయ్యాయి కాబట్టి చాలా బ్యాంకులు ముందుకు రావడం లేదు. అధికారులు ఎన్ని సార్లు రెవ్యూ చేసినా తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు, అప్పులు ఇచ్చే చోట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయ ఆదర్శ రైతుల విషయంలో సకాలంలో తగిన విధంగా స్పందించాలి. నష్టాలు చాలా రకాలు ఉంటాయి. పంట పండేటప్పుడు జరిగే నష్టాలకు సంబంధించి శాఖాపరంగా చాలా నిర్లక్ష్యం ఉంది. కాబట్టి తగిన చర్యలు ముందుగా తీసుకోకుంటే నష్టం జరిగే అవకాశం ఉంటుంది.

ఎరువుల ధరలు పెంచుతున్నారు. సకాలంలో వారికి అందవు. ఇటువంటి వాటి విషయంలో ప్రభుత్వం జాగ్రత్త వహించాలని కోరుతున్నాను. ప్రత్యామ్నాయ పంటల గురించి మాట్లాడితే, మా నల్గొండలో బత్తాయి వేయాలని అన్నారు. బాగా ప్రోత్సహించారు. మూడు, నాలుగు లక్షల హెక్టార్లలో పంట నష్టం వచ్చేసరికి దానిని నరికి వేరే పంట వేసుకునే పరిస్థితి వచ్చింది. ఆపదలు వాటిల్లినప్పుడు, మంచి మంచి మాటలు మాట్లాడుతున్నారు. ప్రత్యామ్నాయ పంటలు ప్రారంభిస్తున్నాము. ఆ పంటలు నిలబడే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నల్గొండ జిల్లాలో మాకు అనుభవం కలిగింది. ప్రోత్సహిస్తున్నారు, అనుభవిస్తున్నాము. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. రైతాంగ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి. రైతులకు తగు న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా (పాడైపోయిన పత్తి చేను మొక్కలను, వరి కంకులను పట్టుకొని చూపించారు) రాష్ట్రంలోని అందరూ చూడాలని చూపించాను. ముఖ్యమంత్రిగారు ఈ సభకు వచ్చేవరకూ ఇక్కడే ఉంచి చూపిస్తాను. నిన్నంతా అక్కడే ఉండి తీసుకువచ్చాను. ముందుగా వ్యవసాయ శాఖామాత్యులైన వివేకానందరెడ్డిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. వారు ఈ సభలో ఉన్నారు. వారి ముందు మాట్లాడడం అర్థవంతంగా ఉంటుంది. ఇంతకుముందే వారిని ఈ సభకు నాయకులుగా ప్రకటించారు కావున వారికి అభినందనలు తెలుపుతున్నాను. గుంటూరు జిల్లా వ్యక్తిగా కాకుండా, అనేక జిల్లాలో ఉన్న

పరిస్థితిని సమీక్షిస్తే, మొదట లైలా తుఫాను, జల్ తుఫాను వచ్చింది. ఈసారి వచ్చినదానికి పేరు పెట్టలేదు. ఝల్ తుఫానుఅని పెడదాము. రైతుల గుండెల్లో ఝల్.

(గౌరవ సభ్యులు శ్రీమతి సిహెచ్. గంగాభవాని నుండి అభ్యంతరాలు )

మనం అన్నం తినేటప్పుడు, అన్నం వండేటప్పుడు ఏమీ ఆలోచించము. కానీ పంట పండించే రైతును గుర్తు తెచ్చుకుంటే చాలా బాధాకరంగా ఉంటుంది. మనం అందరి తరఫున మాట్లాడతాము. అందరి అభిప్రాయం ఈ విషయంలో ఒకటే. ఈ రోజు గుంటూరు జిల్లాలోనే కాదు, అక్కడక్కడ వర్షాల కారణంగా మరణించిన వారికి సభ ద్వారా సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ఒకప్పటి నా నియోజకవర్గం వినుకొండలో ఒక వాగులొ పడి దాదాపు 12 మంది మూడు రోజులు అక్కడే ఉండి మరణించిన వారున్నారు. ఒకరిద్దరు చెట్ల పైకి వెళ్లి రక్షించబడ్డారు. 18 మంది ఒక వాన్‌లో ఉన్నారు. రెండు వాగులు అడ్డం వచ్చాయి. ఎక్కడైతే ప్రమాదం ఉందని తెలుస్తుందో అక్కడ ప్రమాదకరంగా ఉన్నట్లు జెండాను పాతిపెడితే తెలుస్తుంది. ఒక కానిస్టేబుల్‌ని అయినా పెడితే తెలుస్తుంది. ఈతగాళ్లను అయినా పెడితే తెలుస్తుంది. అటువంటి జాగ్రత్తలు ఎక్కడా తీసుకోలేదు. వర్షాలు ఉన్నప్పుడు, తుఫాను హెచ్చరిక ఉన్నప్పుడు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏ విధంగా చెబుతున్నారో, అలాగే వాగులు ఉన్న చోట్ల కాపలా పెట్టాలి. ప్రమాదం ఉంటే వాహనాలు ముందుకు పోరాదని తెలియచేయాలి. ఆ విధమైన సంకేతాలతో బోర్డులు పెట్టడమో, జెండా పెట్టడమో, మనుషులను పెట్టి చెప్పడమో చేయాలి. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

రెండు, మూడు సంవత్సరాల క్రిందట కురిసిన పెద్ద వర్షాలకు ఏదైతే నష్ట పోయారో, దానికి సంబంధించి నష్ట పరిహారం ఇంతవరకూ రాలేదు. కేంద్ర ప్రభుత్వ సహాయక బృందం ఆలస్యంగా వస్తుంది. దొంగలు పడ్డ ఆరు నెలలకు వస్తారు అన్నట్లు వారంతా వస్తారు. వారు అంతా పరిశీలించాలి. వారు రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది పట్టించుకోరు. వినిపించుకోరు. మన అధికారులు వారికి సహకరించడంలేదో, వారు మన అధికారులకు సహకరించడం లేదో తెలియదు. ఇటువంటి విషయాల్లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకరించుకోవాలి. వెంటనే స్పందించాలి. నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి. కరకట్టలు తెగితే ఇప్పటివరకూ బాగు చేయలేదు. అప్పటి వర్షాలకు హడావిడిగా గొట్టాలు, మట్టి వేసి బాగు చేస్తే మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి ఎదురయింది. చాలా చోట్ల నష్టపరిహారం రాలేదు. తోట పెంపకందార్లకు, మెట్ట పొలాలకు, మాగాణి ఇతరత్ర వాటికి ఇవ్వడం లేదు. మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు అయింది.

రైతు పరిస్థితి హృదయవిదారకంగా తయారయింది. మన వద్ద దాదాపు 14,000 నుండి 18,000 మంది కౌలుదార్లు ఉన్నారు. అందరికి విత్తనాలు సరఫరా చేయలేదు, ఎరువులు కూడా వారికి దొరకలేదు. వారంతా ఎక్కువ ధరకు కొన్నారు. వ్యవసాయం చేసుకునే వారందరి పంటలు ఈ విధంగా పాడైపోతే వారందరిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. పొలం సొంతదారుడికన్నా వీరినే ఎక్కువగా కాపాడాలి. పంట పోయినా కూడా కౌలు తప్పకుండా సొంతదారులకు కట్టవలసిన అవసరం ఉంది. చాలా చోట్ల గమనించాము. పొలం సొంతదారుడితోబాటు కౌలుదారులను గమనించాలి.

1.00 PM

అధ్యక్షా, ఎవరు పంట వేశారో వారిని పరిగణనలోకి తీసుకోవాలసిన అవసరముంది. వ్యవసాయం చేసే వాళ్లే నిజమైన రైతులని మనందరికి తెలుసు. ఏది ఏమైనా, అటు కౌలు రైతులను, ఇటు చిన్న, సన్న కారు రైతులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఈరోజున అన్ని జిల్లాలలో కూడా జరిగిందేమిటంటే.. మొట్టమొదట ప్రత్తి చిన్న మొక్కలుగా ఉండగానే పాడై పోయాయి. రైతులు మరలా నాటుకున్నారు. మరలా ప్రత్తి కాయ మీద, పువ్వు మీద ఉండగానే పంట నాశనమైపోయింది. అలాగే, మిరప మొక్కలు కూడా మొట్టమొదట పాడై పోయాయి. తరువాత, మిరప నారు పాడైపోయింది. రైతులు మరలా నాటుకున్నారు. నాటుకున్న తరువాత ఇప్పుడు పిందెలు, కాయలు మొత్తం రాలిపోతున్నాయి. కొన్ని చోట్ల కొంచెం పండిన మిరప కాయ ఉంటే అది చెట్టుకు ఉండగానే బూజు వచ్చేస్తుంది. ఆలాగే, వేరుశెనగ, శెనగ, మొక్కజొన్న వేసిన ప్రాంతాలలో కూడా ఇదే రకమైన పరిస్థితి ఉంది. ఇప్పుడు రెండవ పంట వేయాలంటే ఈ పంట ఇంకా పొలంలోనే ఉంది. పొలం దున్నడానికి లేదు, ఆరడానికి లేదు, ఇంకొక పంట వేసుకోవడానికి వీలు లేదు కాబట్టి తడిసి మోపుడైనటువంటి దాని గురించి ఒకసారి మనం ఆలోచించాలి. ఇప్పుడు శెనగలు, వేరుశెనగ, మొక్కజొన్న గింజలు కల్తీ లేకుండా రైతులకు సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. మార్కెట్‌లో కల్తీ లేని విత్తనాలు సరఫరా కావడం లేదు కాబట్టి, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడమే కాకుండా, రెండవ పంట వేసుకోవడానికి రైతుకు ధైర్యాన్ని ఇచ్చి, వారికి త్వరితగతిన రుణాలను మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికపై పాత రుణాలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. వ్యవసాయదారులంతా కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచారని అందరూ చెబుతుంటారు కాబట్టి, ఈరోజున రాష్ట్రంలోని వ్యవసాయదారులకు నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

రెండవది, వరుణ దేవుడు కాంగ్రెస్ పార్టీ పక్షంలో ఉన్నాడనీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తాడనీ, ఎప్పుడు వర్షం కురవమంటే కురుస్తాడనీ, ఎప్పుడు వద్దంటే అప్పుడు ఆగిపోతాడని చెప్పేవాళ్లు. ఏది ఏమైనా, అధికంగా వర్షాలు కురిపించవద్దని, అతివృష్టి, అనావృష్టి వద్దని మనందరం ఈ సభ ద్వారా వరుణ దేవుణ్ణి కోరుకుందాం. ఈ రోజున, కరవు ఒక ప్రక్కన, వరదలు మరో ప్రక్కన రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి కాబట్టి, వరదల వల్ల నష్టపోతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. చివరిగా, పరిస్థితి ఎంత హృదయ విదారకంగా ఉందంటే.. రాష్ట్రపతి కాని, ప్రధాన మంత్రి కాని, పేద వాడైనా, ధనికుడైనా, ఎంతటి వారైనా ఆకలి వేసినప్పుడు కొంతమంది ఫలహారం తినవచ్చు, కొంతమంది టీ త్రాగవచ్చు, కొంత మంది పాలు, పెరుగు, మజ్జిగ త్రాగవచ్చు, కొంతమంది నెయ్యి తిన వచ్చు, కొంతమంది డైటింగ్ కోసం పండ్లు, కూరగాయలు తినవచ్చు, మరికొంతమంది అన్నం తినవచ్చు. ఇవన్నీ కూడా మనకు గ్రామాల నుండి రావలసిందే. గ్రామీణ ప్రాంతాలలో రైతు, రైతు కూలీ పగలనక, రాత్రనక, ఎండ అనక, వాన అనక తమ రక్తాన్ని చెమటగా మార్చి, తమ భార్యల మెడలలోని నగలను తాకట్టు పెట్టి అప్పు తీసుకువచ్చి పంటలను పండిస్తున్నారు. మనం వాటిని తినబోయేటప్పుడు, ఇది హోటల్ నుండి తీసుకువచ్చారా లేక ఇంట్లో వండారా, డబ్బు పెట్టి కొనుక్కున్నామనే దాని గురించి కాదు ఆలోచించాల్సింది. వాటిని పండించిన రైతు గురించి,

వాటి గిట్టుబాటు ధర గురించి ఆలోచించాలి. మొక్క నాటినప్పటి నుండి పెంచి, పోషించి, నూర్చి ధాన్యపు గింజను మార్కెట్‌కు తీసుకువచ్చేటప్పటికి రైతుకు గిట్టుబాటు ధర ఉండడం లేదు. రాష్ట్రంలో ధాన్యాన్ని మూడు సంవత్సరాల నుండి ఎవరు కొననందున గిడ్డంగులలో మురిగిపోతున్నాయి. ఇళ్లలో మురిగిపోతున్నాయి. వచ్చే పంటను పెట్టుకోవడానికి చోటు లేదు. రైతులు అద్దె కట్టలేరు. ఈ రోజున మార్కెట్‌లో బియ్యం కొనాలంటే ఎంత రేటు ఉందో ఒకసారి ఆలోచించండి. అలాగే, **చెరుకుకు రేటు లేదు.** పంచదార కర్మాగారాలు మూత పడ్డాయి. వాటిని తెరిపించలేదు. అదే చెరకు నుండి తయారైన బెల్లం, పంచదారకు మార్కెట్‌లో ఎంత రేటు ఉన్నదో ఒకసారి ఆలోచించండి. ఈరోజు మార్కెట్‌లో మనం కొనే వస్తువుల రేట్లు బాగా పెరిగిపోయినా రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. రైతు పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో మనందరికి తెలుసు. మనకు అన్నం పెట్టే రైతన్న కాడి క్రింద పడేస్తే ఏమవుతుందో మనం ఆలోచించాలి. రైతు కూడా సమ్మెలు మొదలు పెడితే ఏమవుతుంది? ధర్నాలు చేసి రాష్ట్రాన్ని స్థంభింప చేస్తే ఏమవుతుంది? రైతు ఆ విధంగా చేయడు కనుక, తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. కష్టం వచ్చినా, నష్టం వచ్చినా, వ్యవసాయాన్ని ఇష్టంగా చేసుకునే రైతన్న గురించి మనందరం ఆలోచించకపోతే, ఒక మాట మీద మనం ఉండకపోతే, సీరియస్‌గా తీసుకోకపోతే, కేంద్ర మంత్రులు కాని, రాష్ట్ర మంత్రులు కాని ఏ పార్టీ వారైనా, ఎవరైనా, చట్ట సభలలో ఉన్న వారంతా స్పందించకపోతే, తినడానికి పట్టెడన్నం కూడా దొరకని పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను. ఆకలితో మలమల మాడే స్థితి వస్తుందని మనవి చేస్తున్నాను. తిండి గింజలు దొరకని పరిస్థితి వస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి ఏర్పాట్లు చేయడానికి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మంత్రివర్యులు, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ వివేకానందరెడ్డి గారూ, దయచేసి దీని గురించి ఆలోచించండి. రాయలసీమలో కరవు వస్తే ఎంత బాధగా ఉంటుందో, కొన్ని జిల్లాలలో వరద వస్తే ఎంత బాధగా ఉంటుందో తెలుసు కాబట్టి అన్ని ప్రాంతాలలోని సమస్యలన్నింటిని పరిగణనలోకి తీసుకుందాం. తెలంగాణ, కోస్తా, రాయలసీమ అన్ని ప్రాంతాలలోనూ వరదలు వచ్చాయి. కాకపోతే, కోస్తాలోని ఎక్కువ జిల్లాలలో తుఫాన్లు, వరదలు వచ్చాయి కాబట్టి దయచేసి ఒకసారి అన్ని ప్రాంతాలను సందర్శించి పరిశీలన చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మేమందరం తప్పనిసరిగా మీకు సహకరిస్తాం. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. నేను సభలోకి తీసుకువచ్చిన వరి కంకులను మరొకసారి తేరిపార చూడండి. ఏ విధంగా మొలకలు వచ్చాయో చూడండి. వీటిని సభకు తీసుకురావడం తప్పు అని నేను అనుకోవడం లేదు. మనకు ఆకలి వేసి నప్పుడు తినే ఇడ్లీ, దోసె, అన్నం ఈ గింజ నుండే తయారవుతుంది కాబట్టి మనం రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు చాలా ముఖ్యమైన అంశం మీద ఉదయం నుండి సభలో చర్చ జరుగుతోంది. ఈ విషయంపై అందరికీ ఏకాభిప్రాయం తప్ప భిన్నాభిప్రాయాలు లేవు. ఒక విషయం మాత్రం ఈ సందర్భంగా మనం చర్చించుకోవాలి. దీర్ఘ కాలిక ప్రణాళికలు, కొన్ని తాత్కాలిక ప్రణాళికలు తయారు చేసేటప్పుడు చేసే సర్వేలు చాలా లోప

భూయిష్టంగా ఉంటున్నాయి. ఫిబ్రవరి, 2008 వ సంవత్సరంలో మా ఊరిలో చేసిన సర్వే లోని లోపాలను రెండు సంవత్సరాల పాటు శాసన మండలిలో చర్చించినా పరిష్కారం కాకపోతే, చివరకు పిటీషన్ కమిటీ ద్వారా వాళ్లకు నష్టపరిహారం ఇప్పించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ మధ్య ప్రకాశం జిల్లాలో డీఆర్‌సీ సమావేశంలో జరిగిన చర్చల సందర్భంలో అంతా సీ కోస్ట్‌లో సంభవించిన నష్టాల గురించి సర్వే చేశారు తప్ప, మెట్ట ప్రాంతాలలోని కంది, మిరప, ప్రత్తి గురించి సర్వే చేయలేదు. మాట్లాడలేదు. అదేమంటే.. కంది పచ్చగా ఉంది కదా. మిరప పచ్చగా, ఏపుగా బాగా ఉంది కదా, నష్టం ఏముందన్నారు. పైరు రంగు చూచి, చెట్టు చూచి కాదు సర్వే చేయవలసింది. ఎంత దిగుబడి వస్తుందనే దానిని బేస్ చేసుకొని, సర్వే ఉండాల్సిన అవసరం ఉంది.

రెండవది, ఈ సర్వే రిపోర్టును పంచాయతీ కార్యాలయాలలోని నోటీస్ బోర్డులలో పెడతామని గతంలో ప్రభుత్వం వాగ్దానం చేసింది. కాని, ఇప్పటివరకు నాకు తెలిసినంతవరకు ఏ పంచాయతీ కార్యాలయంలో కూడా నష్టపోయిన రైతుల జాబితాను ప్రకటించలేదు. ఆ విధంగా ప్రకటించకపోవడం వల్ల గోల్‌మాల్ జరిగే అవకాశాలున్నాయి. గ్రామాలలో చాలామంది నిరక్షరాస్యులుంటారు కాబట్టి ఈరోజున పంచాయతీ కార్యాలయంలో నష్టపోయిన వారి జాబితాను పెడుతున్నామని, వచ్చి చూచుకొని, ఎవరికైనా లోపం జరిగితే ఫిర్యాదు చేయమని టాం, టాం వేసి చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ పని ఎక్కడా కూడా జరగడం లేదు కాబట్టి వ్యవసాయ శాఖ మంత్రి గారిని ఈ విషయమై ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

మూడవది, 20 సంవత్సరాలకు పూర్వం ప్రతి గ్రామంలో ఒక వ్యవసాయ అధికారి ఉండేవారు. తరువాత కాలక్రమేణా వచ్చిన మార్పుల దృష్ట్యా, ఆ వ్యవస్థను రద్దు చేశారు. ఇప్పుడు తాలూకా స్థాయిలోనో, మండల స్థాయిలోనో ఒక అగ్రికల్చర్ ఆఫీసర్ ఉంటున్నారు. గతంలోలాగా, ప్రతి గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసరుంటే, మామూలుగా రైతులకు రోజు వారీ సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యాపారులే సలహాదారులుగా ఉంటున్నారు. ఆదర్శ రైతు వ్యవస్థను ఎంత త్వరగా రద్దు చేస్తే అంత మంచిది. వాళ్లు మంచి కంటే చెడు ఎక్కువ చేస్తున్నారు. వీరి మూలంగా ప్రభుత్వానికేమో డబ్బు పోతుంది. వాళ్లకు వ్యవసాయం గురించి తెలిస్తే కదా ఆదర్శ రైతు కావడానికి. గౌరవ వేతనం పేరుతో వారికి సొమ్మునిస్తూ దుర్వినియోగం చేసే బదులు మరొక మంచి కార్యక్రమానికి వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆలాగే, విత్తనాల గురించి ఇంతకు ముందే గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.రావు గారు చెప్పారు. నేను చెప్పే విషయాన్ని కూడా మంత్రి గారు దృష్టిలో పెట్టుకోవాలి. ప్రయివేటు సంస్థలు విత్తనాలను అభివృద్ధి చేసి మార్కెట్‌లో విపరీతమైన రేట్లకు అమ్ముకుంటున్నాయి. విత్తన క్షేత్రాలలో పంటలు పండించి విత్తనాలను ప్రభుత్వం ఎందుకు సరఫరా చేయకూడదు? ప్రకాశం జిల్లాలోని కందుకూరు తాలూకాలో 500 ఎకరాలు విత్తనాభివృద్ధి క్షేత్రానికి పొలం ఉంది. దానిలో పది సంవత్సరాల నుండి ఏ పంట పండించలేదు. ఈ సంవత్సరం మాత్రమే ఒక వంద ఎకరాలలో పంట పండించారు. రాళ్లపాడు ప్రాజెక్టు నుండి ఈ పొలానికి నీళ్లు వస్తాయి. ఖచ్చితంగా, అక్కడ

మంచి విత్తనాన్ని పండించడానికి అవకాశం ఉంది. వర్షం వస్తే మునిగిపోయే ప్రాంతాలలో కాకుండా కొంచెం మెరక ప్రాంతాలలో విత్తనాభివృద్ధి క్షేత్రాలను ప్రతి జిల్లాలో పెట్టి మంచి విత్తనాలను పండించి రైతులకు ఇవ్వాలి. 20 సంవత్సరాలకు పూర్వం, ప్రతి అగ్రికల్చర్ ఆఫీసులో కూడా సబ్సిడీ రేటుకు విత్తనాలను సరఫరా చేసేవారు. ఇప్పుడు వరికి సంబంధించినంతవరకు మామూలుగా సబ్సిడీ లేదు. కేవలం తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు మాత్రమే నారుమళ్లు పోసుకోవడానికి సబ్సిడీ ఇస్తున్నారు. గతంలో ఉన్న పద్ధతిని ఎందుకు తీసివేశారో ఎవరికి తెలియదు. గతంలో అన్ని అగ్రికల్చర్ డిపార్టుమెంట్ స్టోర్సులలో సబ్సిడీకి విత్తనాలను ఇచ్చేవారు. ఆ పరిస్థితిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.

బీమా పథకం గురించి గౌరవ సభ్యులు చర్చించారు. బీమా విధానంలో ఖచ్చితంగా యూనిఫార్మ్ పాలసీ ఉండాలి. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. కొన్ని పంటలకేమో గ్రామం ప్రాతిపదిక అంటారు, మరి కొన్ని పంటలకేమో మండలం ప్రాతిపదిక అంటారు. రెండవది, బ్యాంకులు లోన్ ఇచ్చినప్పుడు మాత్రమే ఇన్సూరెన్స్ క్రింద కట్ చేస్తున్నారు. బ్యాంకు అప్పు వద్దనుకునే వారికి కూడా ఇన్సూరెన్స్ పథకంలో చేరాలనే భావన కలిగించాలి. దీని మీద ఖచ్చితంగా ప్రచారం చేసి రాష్ట్రంలో వ్యవసాయం చేసే వారందరూ ఇన్సూరెన్స్ తీసుకునే విధంగా చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది.

1.10 P.M.

ఇన్సూరెన్స్ కూడా మొత్తం పంట పండించిన తరువాత, కోత కోసిన తరువాత అధికారులు వచ్చి తాలూకా యావరేజ్ తీసి, జిల్లా యావరేజి తీసేవరకూ రెండేళ్లు పడుతోంది. అలా కాకుండా కొంత నిర్దుష్టమైన కాలంలో ఇన్సూరెన్స్‌ను ఇవ్వవలసిన అవసరమున్నది. రెండోది ఈ తుఫానులు, వర్షాల కారణంగా పంట నష్టంతోబాటు అనేక ప్రాజెక్టులకు గండ్లు పడి నష్టం వస్తోంది. ఇటీవలి కాలంలో కాంట్రాక్టర్లు, గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారు. గుండ్లకమ్మ కాలువ పూర్తి కాకుండానే గేట్లు పైకి తెరిచారు. ఈ భారీ వర్షాలవల్ల కొన్ని గేట్లు కొట్టుకుపోయాయి. ఈ కాలువలోని నీళ్లన్నీ పైకి ఎగదన్ని కొన్ని గ్రామాలు ముంపుకు గురయ్యాయి. చిత్తూరు జిల్లాలో అరణి నదికి గత ఇరవై ఏళ్లనుండి ఎప్పుడూ అది గట్లు తెగిపోవడం, కట్టడం జరుగుతుండడం వల్ల రైతులకు నీళ్లు అందడం లేదు. ఈ వర్షాకాలంలో అటువంటి వాటి గురించి జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. మార్కెట్ యార్డులలో వర్షానికి ధాన్యం తడవకుండా కనీస జాగ్రత్త తీసుకోవాలి. మార్కెట్ యార్డులను అన్ని మండల కేంద్రాలలో పెట్టాలి. ఈ మార్కెట్ యార్డులు అన్ని పంటలకు ఉపయోగ పడాలి. వడ్డీ మాఫీ వంటి వాటి గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడారు. కనీసం పదివేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ, దీనిపై దీర్ఘ కాల చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇందాక ప్రొ. రావుగారు ఈ తుఫానులకు కారణం పసిఫిక్ మహాసముద్రంలో వచ్చిన ఉష్ణోగ్రతలు కారణమని అన్నారు. అగ్ర రాజ్యాలు చేసిన తప్పులకు మనం బలైపోతున్నాము. నాకు తెలిసి గత ఇరవై ఏళ్లగా నవంబరు 17వ తేదీ తరువాత ఇప్పుడే ఇంత తీవ్రంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇందుకు సంబంధించి దీర్ఘకాల చర్యలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అధ్యక్షా, మీరు ప్రభుత్వం తరఫున అస్యూరెన్స్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఇక్కడ ఇస్తారని అన్నారు.

MR. CHAIRMAN: Wait for few minutes.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : కేసుల విషయమై మేము డిస్‌కషన్‌కు అడిగాము. కానీ, ఇవ్వలేదు. టైం అయిపోతోంది. డిసెంబరు 9కి యూనియన్ మినిస్టరు గారు స్టేట్‌మెంట్ ఇచ్చి సంవత్సరం అయింది. ఇప్పటి వరకూ కేసుల విషయమై ఒక్క ఇంచ్ కూడా కదలలేదు. నా దగ్గర కొన్ని ఆధారాలున్నాయి. ఒకే టైం లో నాలుగు కేసులు ఏడు, ఎనిమిది కిలోమీటర్ల డిస్టెన్స్‌లో ఉన్నాయి. విద్యార్థులను ....

MR. CHAIRMAN: I know that, leave it to me.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, లైలా తుఫాను, జల్ తుఫానుల నుండి సంభవించిన విపత్తులనుండి కోలుకోకముందే మళ్లీ అధిక వర్షాల కారణంగా మన రాష్ట్రంలో దాదాపు ఒక కోటి ముప్పై లక్షలమంది రైతులు నష్టపోయారు.

<u>సభా కార్యక్రమం</u>

<u>ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు</u>

(ఈ సమయంలో గౌరవ ముఖ్యమంత్రి సభకు విచ్చేశారు.)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, మీ అనుమతితో రెండు మాటలు చెప్పదలచాను. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, పెద్దల సభలో మొట్టమొదటి సారిగా అడుగు పెట్టిన సందర్భంలో, పెద్దలందరి తరఫున శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారికి అభినందనలు తెలియచేస్తున్నాను. యువతరం ప్రతినిధి, రైతు బిడ్డ అయిన గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం అనే దృక్పథంతో ముందుకు వెడుతున్న నేపథ్యంలో మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుతూ, వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేస్తున్నాను.

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

అలాగే, మన రాష్ట్రానికి పధ్నాలుగు నెలలు ముఖ్యమంత్రిగా తమ అపారమైన అనుభవంతో, అమూల్యమైన సేవలందించిన పెద్దలు శ్రీ కె. రోశయ్య గారికి మనస్ఫూర్తిగా గౌరవ సభ్యులందరి తరఫున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అలాగే ముఖ్యమంత్రిగారిని కౌన్సిల్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని, రాబోయే రోజులలో అన్ని రకాల రెప్రెజెంటేషన్‌లో కౌన్సిల్‌ను భాగస్వామ్యం చేయాలని, తద్వారా సభా గౌరవాన్ని ఇనుమడింప చేయాలని కోరుతూ, అన్ని రకాలుగా మంచి జరగాలని భగవంతుని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంలో ఆయనకు అభినంద నలు తెలియచేస్తున్నాను. ప్రస్తుతం క్రైసిస్ ఉన్న తరుణంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చేయడంలో వారు విజయవంతం అవుతారని ఆశిస్తున్నాము. తప్పకుండా ఆయనకు మా సంపూర్ణ సహకారం ఉంటుందని అదే విధంగా డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కౌన్సిల్‌కు కాబినెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా మేము వారిని కోరాము. ఆయన పరిశీలిస్తామని అన్నారు. కాబినెట్‌కు ఇచ్చే 15 శాతంలో పది శాతం అసెంబ్లీ నుండి, 5 శాతం కౌన్సిల్ నుండి ఉండాలనే సాంప్రదాయం పెడితే బాగుంటుంది. ఇదేమీ స్టాట్యుటరీ కాదు కానీ, ఒక మంచి సాంప్రదాయం అవుతుంది. గతంలో కౌన్సిల్ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేసిన దాఖలాలు ఉన్నాయి. మీ సమస్యలు మీకు ఉంటాయి, కాదనలేము. 294 మంది సభ్యులలో 293 మంది సభ్యులను మంత్రులను చేసినా మిగిలిన ఒక్కరిగురించి చర్చించవలసి ఉంటుంది. కౌన్సిల్‌నుండి రిప్రజెంటేషన్ లేదని మేము భావిస్తున్నాము. వై. యస్. వివేకానంద రెడ్డి గారు ఉన్నారంటే ఆయనది వేరే కోటాగా మేము భావిస్తున్నాము. భవిష్యత్తులోనైనా కాబినెట్‌లో కౌన్సిల్ రిప్రజెంటేషన్ ఉండాలని మేము కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారి విధుల నిర్వహణలో విజయవంతం కావాలని కోరుతూ, అందుకు మా సంపూర్ణ సహకారం ఉంటుందని మేము తెలియచేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారికి నిండు మనసుతో మా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మా పార్టీ తరఫున మొన్ననే ముఖ్యమంత్రి గారిని కలిశాము. ప్రజా సమస్యల పరిష్కారంలో మా సహకారం తప్పకుండా ఉంటుంది. సద్విమర్శలు చేస్తాము. వాటిని స్వీకరించాలని కోరుతున్నాము. గతంలో రోశయ్య గారు వచ్చిన తరువాత మార్పు వచ్చింది. మీరు వచ్చిన తరువాత మరికొంత మార్పు రావాలని ఆశిస్తున్నాము. సద్విమర్శలను ఆహ్వానించమని కోరుతున్నాము, తద్వారా ప్రజలకు తగిన లాభం జరుగుతుంది. సమస్యల పరిష్కారంలో మా ఆందోళన వ్యక్తం చేస్తాము. బయట మా పోరాటం మేము కొనసాగిస్తాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ఈ సభలోకి వచ్చిన సందర్భంలో అందరితోబాటు మా అభినందనలు తెలియచేస్తున్నాము. ఈ సభలో ప్రత్యేకంగా చర్చించే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల గురించి ముఖ్యమంత్రిగారే స్వయంగా పూనుకోవాలి. నాలుగేళ్ల నుండి కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి, త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము, అలాగే వారికి మా అండదండలు ఉంటాయని మనవి చేస్తున్నాము.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్) : యువకులు, ముఖ్యమంత్రి అయినటువంటి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారికి తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున అభినందనలు తెలియచేస్తున్నాము. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో కొన్ని విషయాలు స్పష్టం చేశారు చాలా సంతోషం . వారు రాయలసీమకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ హైదరాబాదులోనే పుట్టాను, హైదరాబాదులోనే పెరిగాను అన్నారు. గత సంవత్సరం డిసెంబరు 9 తరువాత ఆంధ్రా తెలంగాణా మానసికంగా విడిపోయింది, చట్టబద్ధంగా ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా

విడిపోవలసిన ఈ సందర్భంలో, శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు ఇవ్వబోతున్న ఈ కీలక సమయంలో వారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. నిజానికి ఇది చాలా క్లిష్ట పరిస్థితి. చట్టపరంగా ఈ యొక్క రాష్ట్ర విభజనకు వారి యొక్క తోడ్పాటును అందజేయవలసిందిగా వారికి హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.20

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, క్రికెట్ ప్లేయర్‌గా, భారతదేశ టీంలో స్థానం సంపాదించి, దేశ ఔన్నత్యాన్ని చాటిచెబుదామనే ధృఢ సంకల్పంతో ఉన్న పరిస్థితులలో, అతి చిన్న వయస్సులోనే, రాజకీయాలలోకి ప్రవేశించి చిన్న వయస్సులోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, అదే రీతిలో సేవలు చేసి, పేరు సంపాదిద్దామన్న తపనతో బాధ్యతలు స్వీకరించి, శాసన మండలి ఏర్పాటైన తరువాత మొట్టమొదటగా మన కౌన్సిలుకు ముఖ్యమంత్రి హోదాలో వారు విచ్చేసినందుకు అందరి తరఫున నా హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారు స్పీకర్‌గా శాసన సభలో సభ్యులందరికీ కూడా ఏ రకమైన సదుపాయాలు ఉండాలని వారు నిరంతరం శ్రమించేవారో, ఇప్పుడు వారే రెండు సభలకు చూసుకోవలసిన బాధ్యత ఉంది కాబట్టి శాసన మండలికి కూడా తగిన ప్రాధాన్యతను ఇస్తూ, మౌలిక వసతులు కల్పిస్తూ, సరైన దిశలో మా సేవలను కూడా ఉపయోగించుకుని, వారితో పాటు, మేము కూడా సిద్ధంగా ఉన్నాము కాబట్టి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకువెళ్ళాలని కోరుకుంటున్నాము. ఆయన మొట్టమొదటి కేబినెట్ సమావేశంలోనే, వారు ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ డి.ఏ. ప్రకటించి, ఉద్యోగుల పట్ల ఉన్న అభిమానాన్ని చాటిచెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అనే క్రికెట్‌లో మంచి ప్లేయర్‌గా మన కిరణ్‌కుమార్ రెడ్డిగారు సి.ఎం.గా ఎన్నికైనందుకు, ఇప్పుడు పెద్దల సభకు వారు విచ్చేసినందుకు ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక స్థిరమైన ప్రభుత్వంగా ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం, మంత్రివర్గం స్థిరంగా, ధైర్యంగా, దృఢచిత్తంతో సమస్యలను ఎదుర్కొనేటటువంటి పద్ధతిలోనే ఈ ప్రభుత్వం కొనసాగాలని, ఆ పద్ధతిలోనే వారికి సంపూర్ణమైన మద్దతు మా వైపు నుంచి కూడా ఉంటుందని తెలియజేసుకుంటూ, ఇద్దరు ముఖ్యమంత్రులు గతంలో కీర్తిశేషులు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు 03.11.2008న ఉద్యోగులకు సంబంధించి, ఉపాధ్యాయులకు ఒక అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. అందులో ముఖ్యంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, అదేవిధంగా 16-08-2010న పెద్దలు రోశయ్యగారు కూడా ఒక అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. దయచేసి ఆ అగ్రిమెంట్లను జీవోల రూపంలో యువ సి.ఎం. అందించి, ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఆవేదనను తొలగిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నేను వారిని కలవడం జరగలేదు. ఇప్పుడే నేను మొదటిసారిగా చూస్తున్నాను. కాబట్టి నేను హృదయపూర్వకంగా వారికి అభినందనలు తెలుపుతున్నాను. వారు యువకులు, ఎన్నో ఆస్పిరేషన్స్ కలవారు. అదే మాదిరిగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా ఎన్నో కాంక్షలు కలవారనే విషయం మీకు చెప్పదలచాను. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రపంచంలోనే ఒక స్థానం

సంపాదించుకున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా సరే, అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి వెడితే అక్కడ మన తెలుగు వాళ్ళకే పేరుంది. అలాంటి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం మీకు దొరికింది. కాబట్టి ఈ రాష్ట్రం యొక్క విద్యాభివృద్ధే కాకుండా, ఈ రాష్ట్రం యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతూ, ప్రపంచంలోనే మన రాష్ట్రానికి ఒక స్థానాన్ని నిలబెడతారని ఆశిస్తున్నాను.

శ్రీ వై. ఎస్. వివేకానందరెడ్డి : అధ్యక్షా, తొలిసారిగా ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న గౌరవ కిరణ్‌కుమార్ రెడ్డి గారు మన కౌన్సిల్‌కు రావడం, ఆ కౌన్సిల్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న నన్ను కూడా వారి మంత్రివర్గంలో చేర్చుకోవడం, ఈ రోజే ఈ హౌజ్ లీడర్‌గా నియమించడం, ఇవన్నీ నాకు చాలా సంతోషాన్ని కలిగించడమే కాకుండా, మన రాష్ట్ర ప్రగతికి దివంగత ముఖ్యమంత్రి గారు తలపెట్టిన కార్యక్రమాలు అన్నింటిని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్ళడానికి అందరి సహాయసహకారాలు వారికి ఉంటాయని మనవిచేస్తూ, విమర్శలను సద్విమర్శలుగా తీసుకుని, ప్రతిపక్షాలను కూడా సరైన రీతిలో గౌరవించి, వారు మన రాష్ట్రాన్ని సర్వతోముఖంగా ముందుకు తీసుకువెళ్ళడానికి అన్ని విధాలా వారికి సహకరిస్తామని మనవిజేస్తూ, భగవంతుడు వారికి కావలసిన శక్తిని, జ్ఞానాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తూ, కౌన్సిల్ తరఫున వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, సి.ఎం. గారు మన కౌన్సిల్‌కు వచ్చిన సందర్భంగా మాట్లాడే అవకాశం నాకు కల్పించండి.

మిస్టర్ ఛైర్మన్ : మీ సబ్జక్టు మీకు ఇస్తానండి. This is a different subject.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి యువకుడు, చదువుకున్న వారు, విశాల భవిష్యత్తును, ఈ రాష్ట్ర ప్రజల కోరికలను మిత్రులు రాజశేఖర్ రెడ్డి గారు చేసిన పనులను సక్రమంగా అనగా జలయజ్ఞం, తదితర సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమం, అభివృద్ధి రెండు చేతుల్లో పెట్టుకుని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకువెడతారన్న ఆశ నాకు ఉంది. ఆయన్ను భగవంతుడు ఆశీర్వదించి, తగిన బలాన్ని, శక్తిని ఇచ్చి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాము. మన మిత్రులు మా జిల్లాకు చాలాకాలం ఇన్‌ఛార్జ్‌గా, పార్టీ తరఫున ఉండి, మనతో కలిసి పనిచేసిన శ్రీ వివేకానంద రెడ్డి మన హౌజ్ లీడర్ అయ్యారు. హౌజ్ సక్రమంగా జరగడానికి వారికి తోడ్పడవలసిందిగా అందర్నీ కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ,) సభ వారు ఇచ్చిన అభినందనలను మీకు అప్పగిస్తూ, ఎల్లప్పుడూ ఈ సభ వారి యొక్క సహాయసహకారాలు మీకు ఉంటాయని చెబుతూ, మా సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మరొక్కసారి చెబుతూ, భగవంతుని యొక్క ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ కలగాలని, తగిన శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇచ్చి మిమ్మల్ని జయప్రదంగా ముందుకు నడపాలని కోరుకుంటూ మరొక్కసారి సభ తరఫున ఇచ్చిన అభినందనలను మీకు అందజేస్తూ, మీ స్పందనను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పెద్దల సభ పునరుద్ధరించడంలో నా వంతు పాత్ర కూడా కొంచెం ఉంది. ఎందుకంటే, గతంలో డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మేనిఫెస్టోలో పెట్టిన తరువాత, కౌన్సిల్ పెట్టాలన్నప్పుడు ఎం.ఎల్.ఎ.లలో చాలా వ్యతిరేకత వచ్చింది. ఎం.ఎల్.ఎ.లకు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కాబట్టి అందరితో ఆయన మాట్లాడారు. నాకు బాగా గుర్తు, ఆయన పుట్టిన రోజున ఈ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అందరినీ కన్విన్స్ చేసి, మనం ఒక కమిట్‌మెంట్ ప్రజలకు ఇచ్చాము, మన మేనిఫెస్టోలో పెట్టాము, దీనిని ఖచ్చితంగా చెయ్యాలని చెప్పి, ఆ రోజు రాజశేఖర్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఈ కౌన్సిల్ రావడం జరిగింది.

మ . 1 . 30

నేను ఒకసారి విజిటర్స్ గ్యాలరీకి వచ్చి కూర్చుని చూచాను. ఎప్పుడో ఒకసారి ఈ సభకు రావాలని అనుకున్నాను. ఇంత తొందరగా, ఈ విధంగా వస్తానని అనుకోలేదు. హౌస్‌లో చట్టం చేసినపుడు నేను ఢిల్లీలో పర్స్యూచేసి దీనిని తేవడంలో గానీ, దీనిని దగ్గర ఉండి చేయడంగానీ జరిగింది. చాలామంది ఎన్నికయిన సభ్యుల ఎలక్షన్సను నేనే మానీటర్ చేసి చేయడం జరిగింది. అప్పుడు కమ్యూనిస్ట్ వారు మిత్రపక్షాలుగా ఉన్నారు. ఏది ఏమైనా చాలా సంతోషం. ఈ రోజు ముఖ్యమంత్రిగా ఈ హౌజ్‌లోకి వచ్చి మీ సలహాలు, విమర్శలు సహృద యంతో స్వీకరిస్తాను. పెద్దల సభను లెజిస్లేటివ్ అసెంబ్లీతో పాటు గౌరవించే విషయంలో వేరే ఆలోచన లేదు. ప్రోటోకాల్‌లో చూస్తే మీ హౌజ్ పెద్దల సభ. రోశయ్యగారు ఇక్కడి సభ్యుడిగా ఉన్నవారైతే నేను అక్కడి సభ్యుడిని. పెద్దల సభను ఖచ్చితంగా గౌరవిస్తాను. మీ పెద్దల సలహాలు ఉన్నపుడే, ఈ రాష్ట్రంలో అభివృద్ధి బాగా జరుగుతుందని నమ్మి, ఈ సభను తీసుకుని రావడం జరిగింది కాబట్టి ఖచ్చితంగా మీ సలహాలు స్వీకరించి, అందరికీ సహకరిస్తానని తెలియజేస్తూ, అభినందనలు తెలియజేసినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Tomorrow we will continue. Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 1.33 p.m. to meet again at 10.00 a.m. on Saturday the 11th December, 2010)